ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 07, సెప్టెంబర్ 2025 16 పేజీలు




# గంగమ్మ ఒడికి.. గణపయ్య



**నేడు భద్రాద్రికి భారీగా గణనాధుల ప్రతిమలు రాక**

**వెల్లువెరిసిన భక్తిభావం**

**చంద్రగ్రహణంలోపు నిమజ్జనాలు పూర్తి చేసేందుకు కసరత్తులు**

**సాయంత్రంలోపు నిమజ్జన ఘాట్ నిర్మానుష్యం**

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

గణపతి నవరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించుకుని చివరి ఘట్టమైన నిమజ్జనోత్సవం కొరకు భద్రాచలంలోని గోదావరి వద్ద గణనాధులు గంగమ్మ ఒడికి చేరుతున్నారు. ఆదివారం చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని సాయంత్రంలోపు నిమజ్జనాలన్ని పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కంకణబద్ధమైంది. ఈ మేరకు గోదావరి పుణ్యనదిలో స్వామి వారి ప్రతిమను నిమజ్జనం చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి గణపతి మండప నిర్వహకులు తరలి వస్తున్నారు. ఆగష్టు 31 నుంచి శనివారం సాయంత్రం వరకు సుమారు 1200ల విఘ్నేశ్వర ప్రతిమలు భద్రాచలం వచ్చి గంగమ్మ ఒడికి చేరినట్లు అధికార యంత్రాంగం తెలియజేస్తుంది. ఎటువంటి అపశృతులు, ప్రమాదాలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టారు. గణపతి ఆశీనులు అయిన వాహనాలు ఎక్కడ కూడా ఆగిపోకుండా హుటాహుటిన నిమజ్జన ఘాట్ వద్ద ప్రతిమలను దించి ప్రతిమ ఆకారాన్ని బట్టి నాటు పడవల ద్వారా, లాంచీల ద్వారా నిమజ్జనం చేస్తున్నారు.

భద్రాచలం, ప్రభాతవార్త :

ఈ ఏర్పాట్లలో భాగంగా ఐదు క్రేన్‌లు, రెండు ఎక్స్‌కవేటర్లు, డోజర్, రెండు లాంచీలు, ఎనిమిది బోట్లను వినియోగిస్తున్నారు. భద్రాచలం పట్టణంలో సైతం దాదాపు శనివారం నిమజ్జనోత్సవ కార్యక్రమాలను ఆయా మండప కమిటీ నిర్వహకులు నిర్వహించారు. దీంతో పట్టణ పోలీసు యంత్రాంగం సీఐ నాగరాజు పర్యవేక్షణలో అధిక సౌండ్‌లు వచ్చి డీజేలకు అనుమతులు ఇవ్వకపోవడం, మద్యం దుకాణాలు బంద్ చేయించడం వంటివి చేశారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవ

2వ పేజీలో...





# రైతుల తిప్పలు.. తప్పేదెన్నడో?

**కలవరపెడుతున్నయూరియా కొరత**

**బస్తాలు వంద, రైతులు 300**

**ఇంకెన్నాళ్లీ యూరియా కష్టాలు**

**పొద్దంతా సంఘాల ముందు పడిగాపులు**



2వ పేజీలో...

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6**

రోజులు గడుస్తున్నా రైతుల యూరియా కష్టాలు తీరట్లేదు. బస్తా యూరియా కోసం నానా తిప్పలు పడుతున్నాడు. మండలంలోని ప్రాథమిక సహకార సంఘాల వద్ద క్యూ లైన్లు కొత్త సినిమా టికెట్ల కోసం కట్టిన క్యూ లైన్ల ను తలపిస్తున్నాయి. ఇచ్చే రెండు బస్తాల కోసం పొద్దంతా పడిగాపులు కాయాల్సి వస్తుంది. చివరికి తన దాకా వచ్చేసరికి యూరియా దొరుకుతుందో లేదో తెలియని పరిస్థితి. దొరకక పోతే తెల్లారి మళ్ళీ పొద్దున్నే వచ్చి లైన్లు



16వ పేజీలో...

### తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్‌గా

# ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**నవంబర్ నాటికి ఒకవైపు**

**ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి**

**ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేసిన మంత్రి**

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్‌ఓబి, ఎంట్రీ ఎగ్జిట్

# రైతుల తిప్పలు తప్పేదెన్నడో

**(మొదటి పేజీ తరువాయి..)**

కట్టాలి. ఒకవేళ దొరికినా ఇచ్చింది సరిపోక మళ్ళీ రావాలి. ఎన్ని ఎకరాలు సాగుచేసినా ఇచ్చేది మాత్రం ఒకటి రెండు బస్తాలు మాత్రమే. వరి సాగు చేసే రైతు మూడు దఫాల్లో యూరియా చల్లుతారు. నాట్లు పూర్తి అయినంక మూడు నాలుగు వారాల మధ్యలో ఒకసారి, 40 రోజులు దాటినాక రెండోసారి, పొట్ట దశలో మూడవ సారి యూరియా చల్లుతారు. ప్రస్తుతం పంటలు రెండవసారి ఎరువులు అందించే దశలో ఉన్నాయి. దాదాపు నెల రోజుల నుండి తిరుగుతున్నా సరిపడ యూరియా దొరకట్లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇలాగే కొనసాగితే, పలు దఫాలుగా పంటకు అందించే యూరియా దొరకకపోతే రైతుకు నష్టాలు, కష్టాలు తప్పవని ఆందోళన చెందుతున్నారు. అధికారులు కొరత లేదు మనకు రావాల్సిన వాటా వస్తుంది, ఇబ్బంది లేకుండా పంపిణీ చేస్తాం అని ప్రకటనలు ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రైతుల కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రాథమిక సహకార సంఘాల ద్వారా సరఫరా అవుతున్న యూరియా సరిపడా రాకపోవటంతో ఎప్పటికప్పుడు కొరత గానే ఉండటంతో సంఘాల వద్దకు రైతుల తాకిడి తగ్గటం లేదు. ఎన్ని ఎకరాలు సాగు చేసినా ఒక ఆధార్ కార్డుకు ఇచ్చేది రెండు బస్తాలే కావటంతో ఇంట్లో ఉన్న కుటుంబసభ్యులందరూ ఆధార్ కార్డులు, పట్టాదార్ పాస్ బుక్కులు పట్టుకొని క్యూ లైన్లలో నిలబడుతున్నారు. ఒకానొక సమయంలో రైతులకు గంటల తరబడి, రోజుల తరబడి వేచి ఉండి ఓపిక నశించి అధికారులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్న పరిస్థితుల్లో ఉద్రిక్తత లు తలెత్తకుండా పోలీసు పహారా మధ్య, వారి పర్యవేక్షణ లో యూరియా సరఫరా కొనసాగుతుంది. నెల్లిపాక సహకార సంఘ పరిధిలో రైతులు మూడు నాలుగు వారాల నుండి వేచి ఉన్నా దొరకని పరిస్థితి నెలకొంది. రైతుల నుండి ఒత్తిడి ఎక్కువ ఉండి, సంఘ కార్యాలయం వద్దకు తాకిడి పెరగటంతో మూడు నాలుగు వారాల నుండి క్రమ పద్ధతిలో పెట్టిన ఆధార్ కార్డులను కూడా బయటకు విసిరేసిన క్రమంలో వాగ్వాదం జరిగింది. దీనిని కప్పిపుచ్చుకోవటానికి రైతులకు పట్టాదార్ పాస్ బుక్ తప్పని సరి అని నిబంధనలు పెట్టారు. ఈ నిబంధనతో ఏజెన్సీ ప్రాంతంలో వున్న రైతులకు ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్నా హక్కు పత్రాలు లేని రైతుల నుండి పాలక వర్గంపై తీవ్రమైన వ్యతిరేకత ఎదురయ్యింది. ఆధార్ కార్డులు సీరియల్ అని పెట్టుకొని మళ్ళీ కొత్తగా పాస్ బుక్కులు అడుగుతున్నారు ఎందుకని, మేము వ్యవసాయం చేస్తున్నామో చెయ్యట్లేదో వచ్చి చూడాలని మారుమూల గ్రామాల నుండి ఇక్కడికి వచ్చేసరికి వున్న బస్తాలు అయిపోతున్నాయి అని, ఎరువులు సరఫరా చేయలేక రోజుకో డ్రామా కు తెర లేపుతున్నారని బాహాటంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా అడిగితే ఆ పార్టీ మీద ఈ పార్టీ, ఈ పార్టీ మీద ఆ పార్టీ యూరియా కొరతకు మీరంటే మీరని కొట్లాడుకోవడం కాదని, క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం చెప్పిన ప్రకారం యూరియా దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే యూరియా కొరత తీర్చాలని పలు పార్టీల రైతుసంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# నర్సంపేట సబ్‌సెంటర్‌లో ఆయుష్మాన్ ఆరోగ్య సేవలపై తనిఖీ

నర్సంపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



పట్టణంలోని సబ్‌సెంటర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో నేషనల్ క్వాలిటీ అశ్యూరేన్స్ స్టాండెర్ట్ బృందం సభ్యులు శనివారం ఆరోగ్య సేవల నిర్వహణపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఇస్తున్నటువంటి ఆరోగ్య సేవలను తెలుసుకున్నారు. అలాగే రికార్డులు పరిశీలించి నాణ్యమైన సేవలు ఏవిధంగా అందుతున్నాయో క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా మందుల లభ్యత, ఆరోగ్య పరీక్షల లభ్యత ఏవిధంగా ఉందో తెలుసుకున్నారు. అదేవిధంగా బయోమెడికల్ వ్యర్థాల నిర్వాహణ వాడిన వస్తువుల స్టెబ్యూలైజేషన్ నిర్వాహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌వో డా. సాంబశివరావు, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో ప్రకాష్, నోడల్ ఆఫీసర్లు, వైద్య బృందం డా. శ్రావణ్, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా. అరుణ్‌చంద్ర, డిస్ట్రిక్ క్వాలిటి మేనేజర్ అరుణ్, డీపీవో అర్చన ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి గణపయ్య

**(మొదటి పేజీ తరువాయి..)**

కార్యక్రమాలు జరిగేలా చర్యలు చేపట్టారు.

**-వెల్లువిరిసిన భక్తిభావం**

పట్టణ వ్యాప్తంగా సుమారు 80 వరకు విఘ్నేశ్వరుని మండపాలను ఏర్పాటు చేసి గణపతి నవరాత్రులను మండప కమిటీ నిర్వహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు చోట్ల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను, మహిళా భక్తుల పూజలు, చిన్నారుల కేరింతలు అంబురాన్నంటాయి. కాగా పట్టణంలో ఏర్పాటు చేసిన భద్రాద్రి కా మహారాజ్ విఘ్నేశ్వరుని ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మండపానికి భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ శివనాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వీ. పాటిల్, ఐటిడిఏ పీవో బీ. రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, కోర్టు సినిమా హీరో రోషన్, పలువురు ప్రముఖులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.

**-నిమజ్జన పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద



గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టడమైనదని తెలియజేసారు. ఆయన వెంట ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, భద్రాచలం సీఐ నాగరాజు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను భలోపేతం చేయాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు నిరంతరం పాటుపడాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండలంలోని లక్కమారిపల్లి, రేబల్లె పాఠశాలను శనివారం రికార్డులను పరిశీలించారు. ముందుగా పాఠశాల విద్యార్థుల హాజరు పట్టికలను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, రవాణా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. సర్కారు పాఠశాలలో మౌళిక వసతులు కల్పించే విధంగా చేస్తున్నారన్నారు. అనంతరం గ్రంథాలయంలో ఎన్ని పుస్తకాలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాలకు రాకుంటే విద్యార్థుల వివరాలు తెలుసుకొని ఇంటింటికి వెళ్లి బండిపై కుర్చీలో పెట్టుకొని పాఠశాలకు తీసుకొస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీవిద్య, పి. సాయినాథ్‌రెడ్డి, నాంపెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

నల్లబెల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

సెప్టెంబర్ 5 గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేస్తుంది. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా మండలంలోని రంగాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ. రాజిరెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందగా అ ఉపాధ్యాయునికి తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పున్నం యాకుబ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యావేర్లు ఎంత చేతుగా ఉంటాయో ఆ చెట్టుపండ్లు అంత మదురంగా ఉంటాయని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి విజయానికి రహస్యం ఏమిలేదని కష్టించి పనిచేయడమే అని ఆయన



విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించడం కోసం నిరంతరం శ్రమించినప్పుడు మాత్రమే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇటీవల టిజీ హెడ్మాస్టర్‌గా పదోన్నతి పొందిన పున్నం యాకుబ్‌రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించినట్లు సాంబయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, సూరి, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, రాంమనోహర్, వెంకటస్వారాజ్యలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**-శనిగరం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం....**

మండలంలోని శనిగరం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫ్రాన్సెస్ జేవియర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నైతిక విలువులు, మానవత్వ విలువలు గల విద్యాబుద్దులు నేర్చుకొని దేశ భవిష్యత్ నిర్మాణంలో పాలుపంచుకోవాలని ఆయన సూచించారు. దీనికి ఉదాహరణ ఉపాధ్యాయ స్థానం నుండి భారతదేశ రెండో రాష్ట్ర పతిగా ఎదిగిన డా. సర్వేపల్లి రాదకృష్ణ అని ఆయన గుర్తు చేశారు. ఆ మహానుభావుని జన్మదినాన్ని ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం విద్యార్థుల సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాలలోని ఉపాధ్యాయులందరికి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు నటరాజు, శ్రీనివాస్, సుశీల, మంజుల, సంధ్యారాణి, రవూఫ్, వెంకట్రాజం, నర్సయ్య, శ్రీలత, సుల్తాన, సంధ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ చైర్మన్ ఇంటి ముందు మృత దేహంతో ఆందోళన

## .ఆర్థిక లావాదేవీలే కారణమా?

*ఇల్లందు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మొట్లగూడెం గ్రామానికి చెందిన గడిపర్తి శ్రీనివాస్ అతని పొలం వద్ద శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి మృతిచెందాడు. కాగా ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆయన మరణానికి కారణమని ఆరోపిస్తూ శనివారం ఇల్లందులోని ఆయన ఇంటి వద్ద మృతదేహంతో కుటుంబ సభ్యులు,





బంధువులు ఆందోళన చేపట్టారు. ఇంటి కిటికీలు, కారు అద్దాలను బంధువులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న డి.ఎస్.పి చంద్రభాను, సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై హసీనా అక్కడికి చేరుకొని వారిని సముదాయించి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా మృతుని సోదరుడు, సోదరి మీడియాతో మాట్లాడారు. గత 20 ఏళ్లుగా పైగా దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తో తన తమ్ముడు గడిపర్తి శ్రీనివాస్ కు సాన్నిహిత్యం ఉందన్నారు. అవసరం నిమిత్తం తన తమ్ముడు వద్ద మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు డబ్బులు తీసుకున్నాడని ఆరోపించారు. పలుసార్లు ఆ డబ్బులను ఇవ్వాలని అడిగినప్పటికీ ఇవ్వకుండా మానసికంగా ఇబ్బందులు గురి చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మోసానికి గురయ్యానని గ్రహించిన తన తమ్ముడు ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. ఆర్థిక లావాదేవీల విషయంలో శుక్రవారం ఖమ్మంలో పంచాయతీ నిర్వహించగా దమ్మాలపాటి వెంకటేశ్వరరావుకు వరుసకు సోదరుడైన దమ్మలపాటి ప్రసాద్ కూడా అక్కడ తన తమ్ముడిని బెదిరించాడని ఆరోపించారు. తన తమ్ముడు గడిపర్తి శ్రీనివాస్ మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మృతుడు గడిపర్తి శ్రీనివాస్ భార్య రమ ఫిర్యాదు మేరకు కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



*రుద్రంపూర్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

కుటుంబ కలహాల నేపథ్య వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం సింగరేణి కొత్తగూడెం ఏరియా కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని ఎర్రగడ్డలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దొంతర బోయిన కామేశ్వరరావు(42) మహారాష్ట్ర రాష్ట్రంలోని చంద్రపూర్ ప్రైవేట్ కంపెనీలో స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్గా పనిచేస్తున్నాడు. మృతుడు కొన్ని రోజులుగా కుటుంబ సమస్యలతో బాధపడుతూ, మనోవేదనకు గురవుతున్నట్టు సమాచారం.

కుటుంబ సభ్యుల మధ్య తరచూ వాగ్వాదాలు జరిగేవని గ్రామస్తులు పేర్కొన్నారు.గత కొన్ని రోజులుగా కుటుంబ కలహాలు నేపథ్యంలో మానసిక ఒత్తిడికి గురైన ఉదయం ఎర్రగడ్డలో ని స్వగృహంలో ఫ్యాన్కు ఉరివేసుకొని చనిపోయాడు. ఇటీవల కాలంలో టూ టౌన్ పోలీసులు దంపతులిద్దరికీ కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు టూ టౌన్ ఎస్.ఐ బండారి కిషోర్ తెలిపారు.ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. మృతుడికి భార్య ,కుమార్తె ఉన్నారు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరివేసుకుని యువకుడు దుర్మరణం

*కూసుమంచి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :*

మండలంలోని మునిగేపల్లి గ్రామంలో ఓ యువకుడు ఉరివేసుకుని దుర్మరణం పాలైన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..మునిగేపల్లి గ్రామానికి చెందిన తుపాకుల సిద్ధు (25) ఓ యువతిని ప్రేమించాడు. ప్రేమించిన ఆ యువతి తన ప్రేమను కాదనడంతో మనస్తాపానికి గురై మద్యానికి బానిసైనాడు. దీంతో శనివారం గ్రామంలో ని సిద్ధు ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుని మరణించాడు. సిద్ధు తండి తుపాకుల హుస్సేన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## గణపతి లడ్డూను దక్కించుకున్న శ్రీనివాసరెడ్డి



*తల్లాడ, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త*

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తల్లాడలోని గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంలో తల్లాడ విడిసి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి దక్కించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం నిర్వహించగా పోటీపడి రూ. 6600లకు వేలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## అనిల్‌కు ఉత్సవ కమిటీ నాయకుల స్వాగతం



*తల్లాడ, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్ గ్రామానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్‌కు ఉత్సవ కమిటీ నాయకులు స్వాగతం పలికారు. విగ్రహం నిమజ్జనం సందర్భంగా గ్రామంలోని యువత విగ్రహానికి ముందు బతుకమ్మ ఆడుకుంటూ కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా అనిల్‌కు గ్రామ యువత స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

## 8న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

*కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :*



కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 8న ఉదయం 11 గంటలకు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో జీ.రవీందర్ శనివా రం తెలిపారు.రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎంపీపీ, జడ్పిటిసి డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాపై సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు,కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నేరాలు-దారుణాలు

### స్నేహితుల మధ్య విభేదాలు తెచ్చిన ఆర్థిక లావాదేవీలు

## మోసపోయానని ఆత్మహత్య

*కారేపల్లి : సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*





రియల్ ఎస్టేట్, కాంట్రాక్ట్ పనులు కలిసి నిర్వహించిన స్నేహితుల మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే మధ్య విభేదాలు నెలకొన్నాయి. దీంతో మనస్థాపం చెందిన గడిపర్తి శ్రీనివాస్(53) అనే వ్యక్తి పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇల్లందు, సింగరేణి మండలాలలో సంచలనం సృష్టించింది. దీనికి సంబంధించి మృతి భార్య గడిపర్తి రమ పిర్యాదు ప్రకారం.. సింగరేణి మండలం మొట్లగూడెంకు చెందిన గడిపర్తి శ్రీనివాస్ రియల్ ఎస్టేట్, కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్నారు. ఇల్లందు కు చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కు మధ్య రియల్ ఎస్టేట్, వ్యక్తిగత ఆర్థిక లావాదేవీల ఉన్నాయి. కొంత కాలంగా ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే వివాదం నడుస్తుంది తనకు సంబంధించి. రూ.1.50 కోట్లు రావాలని గడిపర్తి శ్రీనివాసరావు తెల్పుతుండటో ఈ విషయమై శుక్రవారం ఖమ్మంలో బంధువుల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. ఆర్థికంగా మోసానికి గురయ్యారని పంచాయతీ లో దమ్మాలపాటి ప్రసాద్ అనే వ్యక్తి వ్యక్తిగతం దూషించటంతో మనస్థాపంతో శ్రీనివాసరావు స్వంత గ్రామంలో మొట్లగూడెంలోని తన చేను వద్దకు కారులో చేరుకోని పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి సంబంధించి భార్య గడిపర్తి రమ ఇచ్చిన పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై 2బెరు గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాము కాటుతో మహిళ మృతి.

*పినపాక _సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*

పాము కాటుతో మహిళా మృతి చెందిన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పప్పుల మహాలక్ష్మి ‌ ్మ అనే మహిళ రైతు పొలంలో పనిచేస్తుండగా పాము కరిసింది,స్పందించిన కుటుంబ సభ్యులు వెంటనే పినపాక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వైద్యుల ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మణుగూరు వంద పడక ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహాలక్ష్మి ‌ ్మ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

## వ్యక్తిపై కేసు నమోదు

*తల్లాడ, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త*

తన ఇంటి డోర్లు చేయలేదని బెదిరించి, బూతులు తిట్టిన సంఘటనలో బిల్లుపాడుకు చెందిన వీరనరసింహారావుపై పోలీస్‌లు కేసు నమోదు చేశారు. రుద్రాక్ష అంజయ్య అనే వ్యక్తి డోర్లు రిపేరు చేయలేదని అదే గ్రామానికి చెందిన నరసింహారావు బూతులు తిట్టి చంపుతానని బెదిరించాడని దీంతో పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పొన్నెకల్లు లో వీఆర్ఏ వీరస్వామి మృతి



*కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామం లో వీఆర్ఏ గా పని చేస్తున్న మాలపోలు వీరస్వామి (69) శనివారం మధ్యాహ్నం మృతి చెందారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందాడు.దీంతో వీఆర్ఏ వీరాస్వామి మృతదేహంపై తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ పూలమాలవేసి నివాళు లర్పించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ విజయ,రెవిన్యూ సిబ్బంది మాలపోలు రమేష్,ఉపేందర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు ఎమ్మెల్యే దృష్టితో తీసుకెళ్తాం

## -మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

బూర్గంపహాడ్ ,సెప్టెంబర్7, ప్రభాతవార్త:





బూర్గంపహాడ్ మండలంలో అర్హత కలిగిన నిరుపేదలైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విషయంలో నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి సమస్యను తీసుకువెళ్తానని ఎంపీడీవో జములారెడ్డి అన్నారు. శనివారం బూర్గంపహాడ్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టు డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిలుగా ఆయనతో పాటు ఎస్ఐ మేడా ప్రసాద్ , మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ సమాజంలో నాల్గవ స్తంభంగా ఉన్న జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ మండలం అధికారులకు క్లిష్టతరంగా ఉంటుందని ప్రింట్ మీడియా తరఫున ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తారని ఆ విషయంలో మీ సహకారం మరువలేనిదని అన్నారు.ప్రజా సమస్యలను తమ కథనాల ద్వారా అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా కృషి చేస్తున్న జర్నలిస్టులు మార్గదర్శకులన్నారు. ప్రస్తుతం జర్నలిస్టులు కడు పేద పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి పాత్రికేయులందరికి శాలువా శాలువాతో ఘనంగా సత్కరించి జర్నలిస్టు డే శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రింట్ మీడియా పై అభిమానంతో పాత్రికేయ మిత్రులు అందరికీ బహుమతులను అందజేశారు. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రతి వీడియో ఎప్పుడు కూడా మాకు ఇబ్బంది పెట్టలేదని అన్ని విధాల సహాయ సహకారాలు అందించారని ఈరోజు అధికారంలో ఉన్న అదేవిధంగా సహకారం అందిస్తున్నారని మీలో అర్హత కలిగి ఉన్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు శాసనసభ్యులు పాయం దృష్టికి తీసుకెళ్తానని తప్పకుండా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎస్సై మేడమ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రింట్ మీడియా ఒకప్పుడు సమాజంలో తనదైన ముద్రలతో రాణించేదని ప్రస్తుతం యూట్యూబ్ సోషల్ మీడియా ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. ప్రింట్ మీడియా సభ్యులందరికీ జర్నలిస్టు డే శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు. ప్రెస్ క్లబ్ సభ్యులు మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో జములారెడ్డి, ఎస్ఐ మేడ ప్రసాద్, ఎంపీవో బాలయ్యలను శాలువాతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా ప్రెస్ క్లబ్లో జర్నలిస్టు డే వేడుకల్లో మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, నాయకులు తుపాకుల రవి, సానికొమ్ము లక్ష్మీ చైతన్యరెడ్డి, పంగి సురేష్ లు పాల్గొని జర్నలిస్టులకు జర్నలిస్ట్ డే సందర్భంగా జర్నలిస్టులకు శాలువాలు కప్పి, స్వీటు అందించి శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ప్రింట్ మీడియా ఏ విధంగా సహకరించారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అదే విధంగా ఫోన్ చేసిన వెంటనే స్పందిస్తూ ఉన్నారని గత 20 సంవత్సరాల నుండి ఈ వృత్తిలో కొనసాగుతున్న ప్రింట్ మీడియా మండలంలో ఉన్న అన్ని క్లబ్బులలో కన్నా ప్రింట్ మీడియా కి ఒక ప్రత్యేకత ఉందని కొనియాడారు. ఏ పని చేసేటప్పుడు అయినా తప్పులు ఎవరైనా చేస్తారని వాటిని తెలియజేస్తూ సరిదిద్దుకునే విధంగా సలహాలు సహకారం అందించేను విషయంలో ప్రింట్ మీడియా సభ్యులు ఎప్పుడు ముందుంటారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ మాట్లాడుతూ ఒకప్పుడు ఈ ప్రింట్ మీడియాతో నాకు అవినాభావ సంబంధం ఉందని ఇక్కడ సభ్యత్వం కూడా నాకు ఉందని ప్రింట్ మీడియా లో ఎక్కువ మంది సీనియర్ పాత్రికేయులు ఉన్నారని ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు.అదేవిధంగా లక్ష్మీ పురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్లరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా బి బ్లాక్ నియోజకవర్గ అధ్యక్షులు బర్ల నాగమణి, బాదం రమేష్ రెడ్డి, ఇంగువ రమేష్, కైపు శ్రీనివాసరెడ్డి, ఎస్ పాపా, బిజ్జం వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లరెడ్డి తదితరులు హాజరై జర్నలిస్టు డే వేడుకల్లో భాగంగా జర్నలిస్టులను ఘనంగా శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రింట్ మీడియా సభ్యులు తమకు అందించే సహకారం మరువలేనిదని ఎల్లప్పుడూ తమ సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, గుద్దేటి ప్రవీణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు తోకల మోహన్ రావు, కోశాధికారి గొడపర్తి రాంబాబు, ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బర్ల జోషి, సభ్యులు జక్కిరెడ్డి మల్లారెడ్డి, కొండారెడ్డి, రమేష్, శ్రీనివాస చారి ,వీరభద్రా చారి , వెంకట్ రెడ్డి, గాంధీ, మహేష్, రాము,పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల అపూర్వ కార్యం

## -మూగ జీవాల కొరకు చాటుకున్న ఔదార్యం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



స్నేహితుల దినోత్సవం సందర్భంగా భద్రాచలం జూనియర్ కళాశాల 1982 ఇంటర్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మూగ జీవాల కొరకు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. సుమారు రూ.40వేల విలువ గల కౌ లిఫ్టర్‌ను షిరిడి నుంచి భద్రాచలం తెప్పించారు. కాగా శనివారం జిల్లా పశువైద్యాధికారి వెంకటేశ్వరరావు చేతులమీదుగా ప్రారంభించి జిల్లా ఎస్పీసీఏ సభ్యుడు ఎలిపే ఉదయ్‌కుమార్‌కు అప్పజెప్పారు. ఈ పరికరం పడిపోయిన మూగ జీవాలను లేపి సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే.వీ.రమణ, మావూల్లయ్య, చాలవాది శ్రీనివాస్, ఎస్.ఎస్.మణికంఠ, స్థానిక పశువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మి గణపతి ఆలయాన్ని దర్శించుకున్న డి.ఎస్.పి

సారపాక ,సెప్టెంబర్ 7 ,ప్రభాత వార్త:



సారపాక లోని లక్ష్మిగణపతి దేవాలయంలో లక్ష్మీగణపతి కమిటీ ఆహ్వానం మేరకు పాల్వంచ డి.ఎస్.పి సతీష్ శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగిరెడ్డి, వీరం రెడ్డి జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక ఆకర్షణంగా నిలిచిన మహాలక్ష్మమ్మ కాలనీ గణనాథుడు

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం సారపాక తాళ్ళగుమ్మూరు మహాలక్ష్మమ్మ కాలనీ నందు గణపతి నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన వక్రతుండుడు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాడు. ఈ నవరాత్రులు ప్రత్యేక పూజలు, హోమాలు, మహిళలచే కుంకుమార్చన, భక్తులకు అన్నదానం, చిన్నారులచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నయనానందకరంగా నిలిచాయి. ప్రతీ ఏడు గణనాథుని లడ్డూ ను దక్కించుకోవాలనే ఉత్సాహం తో శనివారం నిర్వహించిన గణనాథుని లడ్డూ వేలంపాట నిర్వహించగా ఎంతో ఉత్కంఠ భరితంగా కుంజా సమీర రూ.50వేడు వక్రతుండుడి లడ్డూ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో చల్లకోట పూర్ణచంద్రరావు, ముత్యాల జై చరణ్, వెంపుల అనిల్, చితారి కొమరయ్య, పత్యం ఉపేందర్, దారపు జానీ, ముత్యాల అక్షిత్, రాట్నాల నాగేశ్వరరావు, జమ్మిసాయిరాం, విధాత,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన దశమ్‌బాబు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపీపీఎస్, వైట్ నాగారం పాఠశాల దుమ్ముగూడెం (మండలం) ప్రధానోపాధ్యాయులు కారంపూడి దశమ్ బాబు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందారు. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ వి.జితేష్ పాటిల్, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ట్రైనీ కలెక్టర్ సౌరవ్ శర్మ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఐడిఓసి కొత్తగూడెంలో అవార్డు ప్రదానం చేసి సన్మానించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన కారంపూడి.దశమ్ బాబుని దుమ్ముగూడెం మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య గారు, దుమ్ముగూడెం జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఏవి రామారావు, నరసాపురం జెడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాస రావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

# రెడ్డిపాలెం లో రికార్డు ధర పలికిన లడ్డు వేలం

## -శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 40వేలకు దక్కించుకున్న స్థానికులు అచ్చిరెడ్డి, రవీందర్ రెడ్డి

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 7,ప్రభాత వార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని రెడ్డిపాలెం గ్రామంలో రికార్డ్ ధర పలికిన లడ్డు వేలం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో శాంతి స్కూల్ సెంటర్ నందు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి మహా లడ్డు వేలం శని వారం నిర్వహించారు ఈ వేలంలో రికార్డ్ ధర 40000 స్థానికులు బాదం అచ్చిరెడ్డి , పోతిరెడ్డి రవీందర్ రెడ్డి ఇరువురు సంయుక్తంగా రికార్డు ధరకు దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు, అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు ఆశీర్వచనాలు అందించి వారికి స్వామివారి మహా లడ్డును అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# మంచినీటి సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మిషన్ భగీరథ కార్మికులు పెండింగ్ వేతనాల కొరకు విధులు బహిష్కరించి పర్ణశాల నీటి శుద్ధి కేంద్రం నందు గత రెండు రోజులుగా ధర్నా చేపట్టిన కారణంగా చర్ల, దుమ్ముగూడెం మండలాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయిందని డీఈ ఎంబీ గ్రిడ్ భద్రాచలం అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున త్వరిత గతిన వారి సమస్యలు పరిష్కరించి నీటి సరఫరా పునఃప్రారంభించబడుతుందని పేర్కొన్నారు.

# పల్లె రహదారుల అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శం...

**- రూ.16.05కోట్లు మంజూరుతో గ్రామీణ రహదారులకు మహర్దశ**

**- 5.90కిలోమీటర్ల మేర రహదారులు, ఐదు హై లెవల్ వంతెనల నిర్మాణం చేపడుతున్నాం**

**- త్వరితగతిన నిర్మాణాలను పూర్తిచేసి గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపరుస్తాం**

**- విలేకర్ల సమావేశంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని**



కొత్తగూడెం, సెప్టెంబర్ 6 – ప్రభాతవార్త:

పల్లె రహదారులను అభివృద్ధి చేయడంలో, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శమని, వివిధ పథకాలలో మంజూరైన నిధులతో ఇప్పటికే గ్రామీణ అనుసంధాన రోడ్లు, ప్రధాన రహదారులు పూర్తిచేశామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జర్నలిస్టు డే సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసిన అనంతరం, పాత్రికేయులను శాలువాలతో సన్మానించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామీణ రహదారులు, పట్టణ అంతర్గత రహదారులు, వంతెనల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖా ద్వారా నియోజకవర్గంలో ఐదు హైలెవల్ వంతెనలు, 5.90కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు లభించాయని, ఇందుకోసం రూ.16.05కోట్ల నిధులు మంజూరయ్యాని తెలిపారు. ఈ నిధులతో లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని పెద్దతండామాన్యతండా మధ్య రూ.1.80కోట్ల వ్యయంతో హైలెవల్ వంతెన, హేమచంద్రాపురం అనిశెట్టిపల్లి వరకు రెండు కిలోమీటర్ల మేర బిటి రోడ్డు, హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, చుంచుపల్లి చిట్టిరామవరం వరకు 2.70కిలోమీటర్ల మేర బిటి రోడ్డు, హైలెవల్ వంతెన, పాతకొత్తగూడెం బైపాస్ పెనుబల్లి మధ్య హైలెవల్ వంతెన, సుజాతనగర్ మండల పరిధిలోని సీతంపేటఅంజనాపురం వరకు 1.20బిటి రోడ్డు, హైలెవల్ వంతెన వంతెన నిర్మాణం చేపడతామని, త్వరలో పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఈఎస్ఐ అమలులో సింగరేణి యాజమాన్యం స్పష్టత ఇవ్వాలి...

**- కాంట్రాక్టర్ల వాటా 3.25 శాతం సింగరేణి యాజమాన్యం చెల్లించాలి**

**- సింగరేణి వ్యాప్తంగా ఈఎస్ఐని అమలు చేయాలి**



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 6 – ప్రభాతవార్త:

ఈఎస్ఐ అమలులో సింగరేణి పర్సనల్ అధికారులు స్పష్టతను ఇవ్వాలని, ఈఎస్ఐ కి కాంట్రాక్టు చెల్లించవలసిన 3.25 శాతాన్ని సింగరేణి యాజమాన్యం చెల్లిస్తూ సెక్యులర్ జారీ చేయాలని, ఏ సైని పైలట్ ప్రాజెక్టు పేరుతో కొన్ని ప్రాంతాలకే పరిమితం చేయకుండా సింగరేణి వ్యాప్తంగా తక్షణములు చేయాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జె ఎస్ ఆధ్వర్యంలో సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా సింగరేణి యాజమాన్యం ఈఎస్ఐ అమలకు అంగీకరించింది. ఈ మేరకు ఆగస్టు 6న అధికారులతో సదస్సు నిర్వహించి కాంట్రాక్టర్లు ఇఎస్ఐ లో నమోదు చేసుకోవాలని డైరెక్షన్ ఇచ్చారు. కానీ సింగరేణి యాజమాన్యం ఇచ్చిన ఆదేశాలలో కాంట్రాక్టర్ల వాటాకు (3.25 శాతం ) సంబంధించి స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో ఈరోజు వరకు ఏ ఒక్క కాంట్రాక్టర్ కూడా ఈ ఎస్ ఐ లో నమోదు చేసుకోలేదు. వారం రోజుల్లో పూర్తి కావలసిన కాంట్రాక్టర్ నమోదు కార్యక్రమం నెలరోజులైనా ఒక కాంట్రాక్టర్ కూడా నమోదు చేసుకోనప్పటికీ దీనిని పర్యవేక్షణ చేయాల్సిన పర్సనల్ అధికారులు కనీస పర్యవేక్షణ కూడా చేయలేదు. సింగరేణి యాజమాన్యం 2022లో కాంట్రాక్ట్ కార్మికులకు ఇఎస్ఐని అమలు చేయడానికి అంగీకరించింది . సింగరేణి సీ అండ్ ఎం డి , ఇఎస్ ఐ బోర్డు మెంబర్ ప్రశాంత్ నంది చౌదరి ఢిల్లీలో ఇఎస్ఐ డైరెక్టర్ ని కలిసి సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు ఇఎస్ఐని అమలు చేయాలని కోరి ఉన్నారు. సి ఎండి గారు అనేక ఆదేశాలు ఇచ్చినప్పటికీ గత మూడు సంవత్సరాలుగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఈఎస్ఐని అమలు చేయడంలో మొదటి నుండి పర్సనల్ విభాగం అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దేవుడు వరమిచ్చిన పూజారులు కరుణించన సందర్భంగా సింగరేణిలో ఇఎస్ఐ అమలు పరిస్థితి నెలకొని ఉంది. ప్రస్తుతం 2025 ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు ఎస్పి దేశవ్యాప్తంగా ప్రత్యేక క్యాంపియన్ నిర్వహిస్తున్నది ఈ క్యాంప్యంలో ఏఎస్ఐ నెంబర్ చేస్తే ఎటువంటి పెనాల్టీలు లేకుండా ఉంటుంది డిసెంబర్ తర్వాత ఇన్స్పెక్షన్ ద్వారా ఈఎస్ఐ అమలు చేయాల్సిన పరిస్థితి వస్తే సింగరేణి యాజమాన్యం గత ఐదు సంవత్సరాల పెనాల్టీన్ కూడా కట్టవలసి వస్తుంది. కోర్టు ల చుట్టూ తిరగవలసి వస్తుంది.ఈ విషయాలన్నీ పర్సనల్ విభాగం అధికారులకు తెలిసిన తెలియనట్లు నటిస్తూ కాంట్రాక్టర్లలో గందరగోళం సృష్టిస్తూ కావాలని ఇఎస్ఐ అమలులో జాప్యం చేస్తున్నారు. ఇప్పటికైనా పర్సనల్ విభాగం అధికారులు ఈఎస్ఐ అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ప్రస్తుతం నడుస్తున్న టెండర్లలో కాంట్రాక్టర్ వాటా 3.25 సింగరేణి యాజమాన్యం చెల్లించే విధంగా, నూతనంగా పిలిచే టండలలో ఈఎస్ఐ ని కోడ్ చేయాలని, పైలెట్ ప్రాజెక్టు పేరుతో కొత్తగూడెం రీజన్కే పరిమితం చేయకుండా సింగరేణి వ్యాప్తంగా ఏఎస్ఐని అమలు చేసే విధంగా సర్క్యులర్ జారీ చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మల్లెల రామనాథం మడిపల్లి కరుణాకర్ భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మంటపంలో కోలాటం

రుద్రంపూర్, సెప్టెంబర్ 6 – ప్రభాతవార్త:



గౌతంపూర్‌లోని వరసిద్ది వినాయక మంటపంలో చిన్నారులతో కోలాటం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు దీపాలంకరణ చేశారు. అనంతరం స్వామివారి శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తరుణ్, ప్రణయ్, ప్రవీణ్, నిరంజన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, భక్త మాతలు విజయ, దుర్గ, శ్రీలత, ఉపేంద్ర, వనిత, వరలక్ష్మీ, సీతమ్మ, అనిత పాల్గొన్నారు.



# తిప్పనపల్లి గ్రామంలో సింగరేణి మెడికల్ క్యాంపు

రుద్రంపూర్, సెప్టెంబర్ 6 – ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా తిప్పనపల్లి గ్రామములో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఏరియా జీఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా తిప్పనపల్లి గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సును కల్పించి, వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ యొక్క ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి. లలిత, స్టాఫ్‌నర్స్ రెహనా, వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన 160 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో, పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్‌టియూసి యూనియన్ గోపు కుమార్, తిప్పనపల్లి గ్రామ సెక్రెటరీ శివ, గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కాకుండా వరంగల్‌లోనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

**- సీఎండీకి కృతజ్ఞతలు తెలిపిన ఏబీకేఎంఎస్ - బీఎంఎస్ నాయకులు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 6 – ప్రభాతవార్త:

సింగరేణి ఉద్యోగుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా నిలిచి, అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు మీకు మరోసారి అభినందనలు తెలియజేస్తున్నాము.గత ఐదు సంవత్సరాలుగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం మా యూనియన్ బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. మా యూనియన్ నిరంతర కృషి ఫలితంగానే కోల్ ఇండియాలో కూడ రాంచీలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం స్వయంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి గారు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంలో సింగరేణిలో కూడా ఇలాంటి ఆసుపత్రి ఏర్పాటు చేయాలనే మీ నిర్ణయం ప్రశంసనీయం, అభినందనీయం.అయితే సింగరేణి కార్యకలాపాలు ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఈ ప్రాంతాల నుండి రోగులను హైదరాబాద్‌కు తరలించడానికి కనీసం ఆరు–ఏడు గంటలు పడుతుంది. ఈ మధ్యలోనే అనేక మంది గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, మైనింగ్ ప్రమాదాల్లో గాయపడి ప్రాణాలు కోల్పోతున్న విషయం అందరికీ తెలిసిందే. మరోవైపు, వరంగల్ భౌగోళికంగా భూపాలపల్లి, రామగుండం, శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి, కొత్తగూడెం వంటి ప్రధాన మైనింగ్ ప్రాంతాలకు అత్యంత సమీపంలో ఉంది. కేవలం రెండు–మూడు గంటల్లో వైద్య సేవలు అందుబాటులోకి రావడం వల్ల కార్మికుల ప్రాణాలు రక్షించబడతాయి. అంతేకాక, వరంగల్ ఇప్పటికే వైద్య, పారామెడికల్ విద్యకు కేంద్రంగా నిలిచి, ఆరోగ్య రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న హెల్త్ సిటీగా గుర్తింపు పొందింది. నైపుణ్యం కలిగిన వైద్యులు, నర్సులు, సిబ్బంది అందుబాటులో ఉండటం వల్ల వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అత్యంత సమర్థవంతంగా నడపవచ్చు. హైదరాబాద్‌లో ఇప్పటికే అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉండగా, వరంగల్‌లో కొత్త సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణలో ఆరోగ్య మౌలిక వసతుల సమన్యాయ అభివృద్ధికి తోడ్పడుతుంది. కాబట్టి, కార్మికుల ప్రాణరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదిత స్థలాన్ని పునఃపరిశీలించి, వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని మా డిమాండ్. సింగరేణి యాజమాన్యం ఈ అభ్యర్థనను అత్యంత గౌరవంగా పరిగణించి, సింగరేణి ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు మరియు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాము.

# పాత పాల్వంచలో బాల గణేష్ల ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్ర

**- ప్రారంభించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:

పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయంలో బాల గణేష్ ల ఆధ్వర్యంలో జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. శనివారం పాత పాల్వంచలో జరిగిన శోభాయాత్రను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. అంతకుముందు పూజారి పురాణం పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ సభ్యులు మసనం శరత్, కోసూరి కిరణ్ కుమార్,రౌతు మల్లేష్,బొందిల శేషగిరి,పాశం నాసరయ్య,ముత్యాల కోటేశ్వరరావు,గుగులోతు మంగ్యా, కూరాకుల సతీష్,కంచర్ల నాగరాజు, దంగా హర్షిత్,గోలి షణ్ముఖరెడ్డి, అపరిచింతల విష్ణు,జోనెల రెడ్డి, బాల నిర్వాహకులు పాల్గొన్నారు.






# గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన శోభాయాత్రలో చిందులేసి ఆడిన కొత్వాల

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:

గణపతి మహోత్సవాలు ముగింపుగా గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన శోభాయాత్రలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు చిందులేసి ఆడారు. శనివారం పాత పాల్వంచలోని గడియకట్టలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ఊరేగింపులో కొత్వాల..యువకులతో కలిసి, డాన్స్ చేశారు. ..కొత్వాల తోపాటు వందలాది మంది మహిళలు,



యువత, భక్తులు పాటలకు స్టెప్పులు వేసి, అందరిని ఆహ్లాదపరిచారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి ఘనంగా వీడ్కోలు

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబరన 6 - ప్రభాతవార్త:

వినాయక చవితి దగ్గర నుండి అనంత పద్మనాభ చతుర్దశి వరకు అంగరంగ వైభవంగా 11 రోజులు పూజలు అందుకొని నిమజ్జనానికి గౌరమ్మ తనయుడు గంగమ్మ ఒడిలోకి గణేష్ మహరాజ్ ని శోభాయమానంగా సాగనంపుతున్న కొల్లు వారి కుటుంబం సభ్యులు బస్తీ వాసులు శ్రీనగర్ సీనియర్ మాజీ తాజా ఎంపీటీసీ శ్రీమతి కొల్లు పద్మ కొండలరావు సంపత్ కుమార్ ,పావని,, కియాన్స్,సంతోష్ కుమార్, నాగమణి, యషిక, లోహితాక్ష్ , శ్రీనివాస్, నాగేంద్ర, సందీప్,వరసురజ్, సునీత, హరిణి, జయ, తదితరులు పాల్గొని విజయవంతం గా గంగమ్మ ఒడిలోకి సాగనంపారు.



# ఘనంగా జర్నలిస్టుల దినోత్సవం

**- కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కూనంనేని**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:



జర్నలిస్టులందరూ తనకు ఎంతో అండదండగా నిలిచి సహాయం చేశారని మీ అందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు విశ్రమించనని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు . పాల్వంచలోని ప్రెస్ క్లబ్లో శనివారం క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్ట్ వేడుకలు జరిగాయి .ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కేక్ కట్ చేసి జర్నలిస్టులందరినీ శాలువాలతో సత్కరించారు. జర్నలిస్టులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ప్రెస్ క్లబ్ కమిటీ తరఫున జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయించాలని జర్నలిస్టులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి వారదులుగా అనేక ప్రజా సమస్యలను గుర్తించి వార్తలు రాసి ప్రభుత్వం దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. పాల్వంచ లో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాదని అన్నారు.త్వరలోనే జర్నలిస్టులందరికీ స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్వంచ ప్రెస్ క్లబ్ సభ్యులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# సరోజిని ఆశ్రమానికి ఫ్రిజ్ వితరణ

చుంచుపల్లి, సెప్టెంబరన 6 - ప్రభాతవార్త:

తెలంగాణా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్ కొత్తగూడెం ఆధ్వర్యంలో మాజీ సభ్యులు, దివంగత కొడాలి ప్రేమ చంద్రరావు కుటుంబ సభ్యులు రూ.18 వేల రూపాయలు విలువైన ఎల్జీ కంపెనీ ఫ్రిడ్జ్, గ్రైండర్ను శనివారం భద్రాచలం సరోజినీ ఆశ్రమం నిర్వాహకులకు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ భవనం లో సభ్యుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రేమ చంద్రరావు కుటుంబ సభ్యులు గతంలో కూడా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, గొత్తి కోయల గిరిజన గ్రామాలలో నాణ్యమైన వస్త్రాలు ఇవ్వడం జరిగింది అని భవిష్యత్తు



లో కూడా వారి దాతృత్వం ఇలాగే కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు విజయ మోహన్, జోసెఫ్, మైనేని నాగేశ్వరరావు, సత్యానందం, సామ్యూల్, ధర్మారావు, ప్రవీణ్ కుమార్, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వర్తక సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:

గౌరవనీయులైన విలేకరి గారికి గత తొమ్మిది రోజులు నవరాత్రులు వర్తక సంఘం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు అతి వైభవంగా జరుపుకున్నాము ఈ నవరాత్రులలో వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో సాంస్క ృతిక కార్యక్రమాలు, భరతనాట్యాలు, హోమాలు, కీర్తనలు అన్నప్రసాదాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు , పాల్వంచ మార్కెట్ మొత్తం కూడా మంచిగా ఉండాలని వ్యాపారం మంచిగా ఉండాలని ఈ పూజలు జరపడం జరిగింది అని తెలియజేశారు ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఈ ఊరేగింపులో పవర్ఫుల్ వర్తక సంఘం శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి ఊరేగింపు రథం దగ్గరికి కార్పొరేషన్ కమిషనర్ మేడం సుజాత గారు ఊరేగింపు రథం దగ్గరకు వచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు ఈ ఊరేగింపులో అంబికా దర్బార్ ఏజెన్సీ అంగులూరి ప్రసాద్ ఐదు అడుగుల అంబికా దర్బార్ అగర్బత్తిని వెలిగించి ప్రత్యేకతను చాటారు ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉప్పు శెట్టి రాకేష్ , దోగిపర్తి సతీష్, బచ్చు శ్రీనివాస్, వసుంధర జ్యువెలరీ అధినేత సంక రాము, ఆడెపు నాగరాజు, పెంద్యాల సతీష్, గర్రె శివ శేగు జనార్ధన్ బచ్చు రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఎన్విరాన్మెంటల్ ఐకాన్ అవార్డు అందుకున్న విశ్వామిత్ర చౌహాన్

చుంచుపల్లి, సెప్టెంబరన 6 - ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత మూడు సంవత్సరాలుగా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ను జర్నలిస్ట్ దినోత్సవం సందర్భంగా బుర్గంపాడు ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పలు రంగాల్లో సమాజ సేవలు చేస్తున్న వారిని గుర్తించి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో



నిర్వాహకులు ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ ను జబర్దస్త్ ఫేమ్ దొరబాబు రైజింగ్ రాజు చేతుల మీదగా ఎన్విరాన్మెంటల్ ఐకాన్ అవార్డును అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం ప్రకృతి ప్రేమికుడు ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

# సింగరేణి కార్మికుడికి యాక్సిడెంట్...

**- పరామర్శించిన సాబీర్పాషా**

చుంచుపల్లి, సెప్టెంబరన 6 - ప్రభాతవార్త:



చంచుపల్లి మండలం బాబు క్యాంప్ గ్రామపంచాయతీ డీసీబీ బ్యాంక్ ఎదురుగా శుక్రవారం రాత్రి సమయంలో విద్యానగర్ కాలనీ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు యాంద్ర అప్పారావు కుమారుడు చమన్ బస్తీ నివాసి యాంద్ర నణీత్ సింగరేణి ఉద్యోగిని వెనుక నుంచి మరో వాహనం ఢీకొట్టడంతో ప్రమాదానికి గురయ్యాడు. ఆక్సిడెంట్ అయి గాయలతో సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు చేరిన విషయం తెలిసిన వెంటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ సాబీర్ పాషా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గారాసి వెంకన్న , వాసిరెడ్డి మురళి , ఎస్సీడబ్ల్యూ యూనియన్ జనరల్ సెక్రటరీ వంగ వెంకట్, ఏఐటీయూసీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రజాక్ , కాంట్రాక్టర్ కోటి హాస్పిటల్ కి వెళ్లి నణీత్ ని పరామర్శించడం జరిగింది. మెరుగైన చికిత్స అందించాలని సింగరేణి డాక్టర్స్ని కోరడం జరిగినది. ఎల్లప్పుడు సిపిఐ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుంది అని నణీత్ తల్లికి, అక్కకి సాబీర్ పాషా భరోసా ఇవ్వడం జరిగింది.నణీత్ ని పరామర్శించటానికి భద్రాద్రి జిల్లా కౌన్సిల్ సభ్యులు పోలమూరి శ్రీనివాస్ ,జిల్లా సమితి సభ్యులు యాంద్ర మహేష్ , కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎండీ బాబ్జి , బాబుక్యాంప్ శాఖ కార్యదర్శి అల్లాకొండ కోటి , నాయకులు కోడూరి నగేష్ , ఎస్సీడబ్ల్యూ, ఏఐటీయూసీ నాయకులు, నణీత్ స్నేహితులు రావడం జరిగినది.

## మండల, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు - 2025

**- ఓటర్ల ముసాయిదా జాబితా ప్రదర్శన**

**- మండల ఎంపీడీవో ఆర్.రమాదేవి**

**బోనకల్, ప్రభాతవార్త :**

ప్రాదేశిక ఎన్నికలు2025 పురస్కరించుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ రోజు అనగా ది.06.09.2025 న బోనకల్లు మండలములోని 13 మండల ప్రాదేశిక నియోజకవర్గాల కేంద్రాలలో మరియు మండల పరిషత్ కార్యాలయము, బోనకల్లు నోటీసు బోర్డుల నందు మండల ప్రాదేశిక నియోజకవర్గాల వారిగా ఫోటో ఓటర్ల ముసాయిదా జాబితా మరియు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శుల అధ్యర్యములో గ్రామ పంచాయతీ నోటీసు బోర్డు పైన మండల పరిషత్ కార్యాలయమునందు



ఎంపీడీవో మరియు సిబ్బంది ఆధ్వర్యములో నోటీసు బోర్డు పైన ప్రచురించనైనది . ఇట్టి ప్రచురణ చేసిన ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాలపై మరియు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలపై గ్రామ ప్రజలకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది.08.09.2025 వరకు సంబంధిత గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులకు / మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు లిఖిత పూర్వకముగా తెలియచేయ వలసినదిగా తెలియ చేయనైనది.




## బాణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐదు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

**- ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు తగిన గౌరవం**



**ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ చేతుల మీదుగా బాణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హెచ్.ఎం. ఇ. వెంకటరామిరెడ్డి, కె. ప్రేమ్‌కుమార్ (మ్యాథ్స్), పి. కృష్ణ ప్రసాద్ (ఫిజిక్స్), ఎం. శంకర్రావు (బయాలజీ), సి.హెచ్. శ్రీదేవి (హిందీ), వి. శ్రీనివాస్ (పీడీ)లకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఒకే గ్రామానికి చెందిన ఐదు మంది ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు అందుకోవడం ఎంతో గర్వకారణమని, అభినందనీయమని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి వలననే విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా మారుతున్నారని, వారి సేవలు అపారమని ప్రశంసించారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను బాణాపురం గ్రామ ప్రజలు, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి భాస్కర్ రెడ్డి, పలువురు ప్రముఖులు, సహచర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఘనంగా అభినందించారు. వారి అంకితభావం వల్ల బాణాపురం పాఠశాల ప్రతిష్ట మరింత ఎత్తుకు చేరిందని వారు పేర్కొన్నారు.

## రైతుల పట్ల వివక్షత చూపుతున్న డిఆర్ఏ కంపెనీ అధికారులు

**- రైతుల విద్యుత్ లైన్లు తొలగింపు**

**- నెలలు గడుస్తున్న పునరుద్ధరణ చేయని వైనం**

**- తక్షణమే విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలి**

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల**



**బోనకల్, ప్రభాతవార్త :**




గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు మా భాగంగా గత ఐదు నెలల క్రితం బ్రాహ్మణపల్లి సమీపంలో విద్యుత్ లైను తొలగించడంతో రైతు తీవ్ర ఇవాల్లు ఎదుర్కొంటున్నారు. దీంతో శనివారం బోనకల్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న హైవే కార్యాలయ వద్ద రైతులు సమస్యను పరిష్కరించాలని వాహన రాకపోకలను అడ్డుకొని ధర్నా చేశారు ఈ సందర్భంగా ఆనంద రావుమాట్లాడుతూ గత ఐదు నెల క్రితం రైతులకు వ్యవసాయ మోటార్లు ఉపయోగించే లైన్లను హైవే పనుల నిమిత్తం తొలగించారు అన్నారు. సత్వరమే క్రొత్త విద్యుత్ లైన్లు ఏర్పాలు చేసి విద్యుత్ పునరుద్ధరణ చేస్తామని హైవే అ తెలిపినప్పటికీ, నేటికి నెలలు గడస్తున్నా పునరుద్ధరణ చేయకపోవడం దారుణమని అన్నారు. సతకం రైతులు కార్యాలయం చుట్టూ తిరిగి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యుత్ అధికారుల దృష్టికి పలుమారు తీసుకువెళ్లినా సమస్య పరిష్కరించలేకపోయారని అన్నారు. దీంతో రైతులతో కలిసి హైవే కార్యా వద్ద ధర్నా చేశామని, దీంతో హైవే అధికారులు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని రు. సమస్యను పరిష్కరించకుండా రైతులను వేదిస్తే పెద్ద ఎత్తున రైతులతో హైవే పనులను అగ్రగిస్తా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిపిఐ , కాంగ్రెస్ నాయకులు వంగాల నరసింహ, మడుపల్లి వెంకటేశ్వర్లు, యాదాల రవి, సాధినేని సురేష్, కొంగర జగన్మోహన్, ఏనుగు రవికుమార్, గాదె నర్సోత్తమ రెడ్డి, పెద్దప్రోలు సైదులు డా కృట్రయ్య, వంగాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా దామల పుల్లయ్య



**బోనకల్, ప్రభాతవార్త :**

మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్యను అభినందించిన కవి తవిద్యారంగంలో మీ పేరు వెలుగొందుతుందని, మీ నిబద్ధత అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని, బోనకల్ మండలానికే మీరు ఒక వెలుగు, ఉత్తమ మండల విద్యా శాఖ అధికారిగా మీ సేవలు అభినందనీయమని, మీ వృత్తి పట్ల మీకున్న నిబద్ధత, మీ నిస్వార్థ సేవ, మీ సేవ గుణం, అన్నీ ఈ విజయానికి కారణమని, మీకు జిల్లా కలెక్టర్‌చే లభించిన ఈ అవార్డు, మీ కృషికి దక్కిన గొప్ప గుర్తింపని, మీ నిస్వార్థ సేవకు మా ప్రణామం, మీ నైతిక విలువలకు మా శ్లాఘనీయం. ఇలాగే మరెన్నో విజయాలు సాధించలని , బోనకల్ మండలాన్ని మరింత ముందుకు నడిపించలని పలువురు కోరారు.

## చిత్తరోడ్లకు ఇక స్వస్తి...

**- అన్ని గ్రామాల్లో సీసీ రహదారులకు మోక్షం**

**- ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు**

**- గరీబ్‌పేట పంచాయతీ లక్ష్మీపురంతండాలో పరిశీలన**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 6 – ప్రభాతవార్త:**



గత పాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోకుండా అరకొర వసతులతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఒక ఆదర్శ నియోజకవర్గంగా కొత్తగూడెంను తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రతీ ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పెద్దలతో పోట్లాడి మరి నిధులు సాధించి తన నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తూ నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తున్నారు. అన్ని పంచాయతీల్లోని మారుమూల గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణానికి ఆయన పూనుకున్నారు. ఈ నేపథ్యంలో సుజాతనగర్ మండలం గరీబ్‌పేట పంచాయతీ లక్ష్మీపురం తండా గ్రామంలో బురదమయంగా ఉన్న రహదారులను చూసి ఈ విషయాన్ని సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి బీమనబోయిన రాంబాబు ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే స్పందించిన ఆయన లక్ష్మీపురంతండా గ్రామంలో సీసీ రహదారులు నిర్మించాలని ఆదేశించారు. ఈ మేరకు నిధులను కూడా మంజూరు చేశారు. దీంతో శనివారం పంచాయతీరాజ్ ఏఈ తో పాటు సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి బీమనబోయిన రాంబాబు గ్రామంలో పర్యటించి మంజూరైన రోడ్లను పరిశీలించారు. చిన్న వర్షానికే చిత్తడిగా మారే రహదారులకు ఒక స్వస్తి పలికే రోజు దగ్గరపడిందని, ఎమ్మెల్యే హయాంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాంబాబు చెప్పారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఏదో ఒక రూపంలో మేలు చేయడమే ఎమ్మెల్యే కర్తవ్యంగా పనిచేస్తున్నారని రాంబాబు కొనియాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపరిష్కారానికి కూడా ప్రత్యేక కృషి చేస్తారని అన్నారు. తమ గ్రామంలో సీసీ రహదారిని ఏర్పాటు చేస్తున్న ఎమ్మెల్యేకు గ్రామప్రజలు భూక్యా శ్రీనివాస్, రూప్లా, లకావత్ రమేష్, బానోత్ శివకుమార్, రవి, భవాని శంకర్, ఈరు, శ్రీను, రమేష్, ప్రవీణ్‌కుమార్, అరుణ, రాధ, సునీత, లలిత, ఉపేందర్, సూర్య తదితరులు కృతజ్ఞతలు తెలుపున్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**- చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 6 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం, హైదరాబాద్ శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం స్థలం రైతు బజార్ పోచమ్మ తల్లి టెంపుల్ కూలీ లైన్ కొత్తగూడెంలో ఆదివారం జరిగే ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ శిబిరం కొనసాగుతుందని, ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ ప్రస్తుతము వాడుతున్న మందులు కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకొని రాగలరన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పట్టణ గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు చత్రపతి శివాజీ మహారాజు సేవా సంఘం కమిటీ సభ్యులు రేఖ రాజశేఖర్, పెద్దిరెడ్డి గోపిరెడ్డి, గునిగంటి చందర్, నమ్మి జగదీష్, ఏమునూరు శివ, సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వనమాల సుదర్శన్, ఠాకూర్ నారాయణ సింగ్,కరుణాకర్, ఈర్ల శ్యామ్ పిలుపునిచ్చారు.

# ఆదివాసీ జాతి మహిళ ప్రతిభకు.. జాతీయ గుర్తింపు

**- విప్పపువ్వుతో లడ్డూ తయారీ, గిరిజన మహిళ సేవకు**

**గిడుగు జాతీయ పురస్కారం అందుకున్న తుర్రం జ్యోతి**

**- దుమ్ముగూడెం మండలం మంగువాయిబాడువాకు**

**చెందిన తుర్రం జ్యోతికి పలువురు అభినందనలు**

**- ఎందరో మహిళలకు ఆమె ఆదర్శం**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఏజెన్సీలోని మారుమూల ఆదివాసీ గ్రామంలో జన్మించి నేడు గిడుగు జాతీయ పురస్కారాన్ని అందుకున్న ఒక ఆదివాసీ మహిళా విద్యావంతురాలిని పలువురు అభినందిస్తూ ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ శంకరం వేదిక సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 2025 గిడుగు జాతీయ పురస్కారం గిరిజన మహిళా సేవా విభాగంలో భద్రాచలం ఏజెన్సీలోని దుమ్ముగూడెం మండలం మండువాయిబాడువ గ్రామానికి చెందిన తుర్రం జ్యోతి అనే విద్యావంతురాలు జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రతి యేటా గిడుగు రామ్మూర్తి పుట్టిన రోజు అయిన ఆగష్టు 29వ తేదీన జాతీయ పురస్కారాలను ఆ ఫౌండేషన్ ద్వారా గిడుగు జాతీయ, సాహిత్యసేవా రంగాల్లో కృషి చేసిన వారికి అందిస్తున్నారు. ఈక్రమంలో 2025 గిడుగు జాతీయ పురస్కారాన్ని గిరిజన మహిళా సేవా విభాగంలో మంగువాయిబాడువా గ్రామానికి చెందిన తుర్రం జ్యోతి అనే ఆదివాసీ మహిళ ఏజెన్సీ ప్రాంతంలో విరివిగా దొరికే విప్పపువ్వుతో లడ్డూ, బర్ఫీ చాక్లెట్, టీ తయారు చేసే విధానంపై ఈ జాతీయ పురస్కారాన్ని హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆగష్టు 29వ తేదీన జరిగిన కార్యక్రమంలో ఆమె జాతీయ పురస్కారాన్ని అందుకుంది. వృత్తి రీత్యా ఉపాధ్యాయురాలైన తుర్రం జ్యోతి పేదరికంలో ఉండి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న



ఆదివాసీ మహిళల స్వయం ఉపాధి కల్పించుటకు 30 మంది మహిళలతో ఏజెన్సీ ప్రాంతంలో దొరికే విప్పపువ్వు లడ్డూ తయారీని ప్రారంభించింది. శ్రీముత్యాలమ్మ జాయింట్ లయాబిలిటీ గ్రూప్‌గా నామకరణం చేసి రిజిస్ట్రేషన్ చేయించారు. విప్పపువ్వుతో వినూత్న ప్రయత్నాలు చేసి ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఫుడ్ సర్టిఫికేట్‌ను తీసుకుని విప్పపువ్వుతో, బర్ఫీ, విప్పపువ్వు టీ, చాక్లెట్ తయారు చేస్తూ మార్కెట్‌లో విజయవంతంగా అమ్మకాలు జరుపుకుంటూ చాలా మంది మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించారు. ఆమె చేస్తున్న ఈ ప్రయత్నాలు, ప్రతిభను గుర్తించి గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ గుర్తించి గిడుగు జాతీయ పురస్కారాన్ని అందించారు. ఏజెన్సీ ప్రాంతంలోని దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన మండువాయిబాడువాలో జన్మించి ఆదివాసీ జాతికి ఒక గుర్తింపును తీసుకుని వచ్చిన ఆమెను ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

**- విద్యావంతురాలు తుర్రం జ్యోతి**

దుమ్ముగూడెం మండలం మండువాయిబాడువాలోని ఆదివాసీ కుటుంబం శ్రీరాములు, భద్రమ్మ దంపతుల కుమార్తె అయిన తుర్రం జ్యోతి 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు మంగువాయిబాడువా ఆశ్రమ పాఠశాలలో చదివి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ భద్రాచలంలో విద్యనభ్యసించింది. ఇంటర్ ఎర్రగుంటలో డిగ్రీ భద్రాచలం ప్రభుత్వ కళాశాలలో పోస్టుగ్రాడ్యుయేషన్ ఉస్మానియా ఆర్ట్ కళాశాలలో ఎం.ఏ ఎకనామిక్స్ చదివింది.



2000ల సంవత్సరంలో జీవివికే ఉపాధ్యాయురాలుగా ఆమె ఉద్యోగ అవకాశాన్ని పొంది 2001లో మెరిట్ డీఎస్సీలో ఎస్‌జీటీగా చేస్తూ 2001లోనే అంట్రైన్డ్ డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైంది. ప్రస్తుతం తుర్రం జ్యోతి చర్ల మండలం తేగడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. చిన్ననాటి విద్యార్థిగా ఉన్న దశలోనే గిరిజన సంక్షేమ పరిషత్‌లో మహిళా అధ్యక్షురాలిగా పనిచేసి ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థుల కోసం సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టల్ ఏర్పాటుకు ఉద్యమం చేపట్టింది. 2018లో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా జిల్లా స్థాయిలో అవార్డును సైతం కైవసం చేసుకుంది. గిరిజన మహిళల స్వయం ఉపాధి కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతో ఒక జాయింట్ లయబిలిటీ గ్రూప్‌ను ఏర్పాటు చేసి విప్పపువ్వుతో లడ్డూలు తయారు చేస్తూ అనేకమంది మహిళలకు స్వయం ఉపాధిని కల్పించింది. గిడుగు జాతీయ పురస్కారం అందుకోవడం పట్ల పలువురు ఆమెను అభినందిస్తున్నారు.

**- నేడు తుర్రం జ్యోతికి సన్మానం**



దుమ్ముగూడెం ఏజెన్సీలోని మారుమూల గ్రామమైన మంగువాయిబాడువా గ్రామంలో ఆదివాసీ కుటుంబంలో జన్మించి జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న సందర్భంగా ఆదివారం కుటుంబసభ్యులు, బంధువులు తుర్రం జ్యోతిని మంగువాయిబాడువా గ్రామంలో సన్మానించనున్నారు. ఈ గుర్తింపు పొందడానికి భర్త మన్మోహన్ సహాయ సహకారాలు మరువలేనివని ఆమె ప్రభాతవార్తతో అన్నారు.

# గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు...

**- గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్**

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబరన 6 - ప్రభాతవార్త:**



గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలియజేసారు. శనివారం నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టడమైనదని తెలియజేసారు.



# రైతుల తిప్పలు తప్పేదెన్నడో

**- కలవర పెడుతున్న యూరియా కొరత**

**- బస్తాలు వంద, రైతులు 300**

**- ఇంకెన్నాళ్లీ యూరియా కష్టాలు**

**- పొద్దంతా సంఘాల ముందు పడిగాపులు**

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6 :**

రోజులు గడుస్తున్నా రైతుల యూరియా కష్టాలు తీరట్లేదు. బస్తా యూరియా కోసం నానా తిప్పలు పడుతున్నాడు. మండలంలోని ప్రాథమిక సహకార సంఘాల వద్ద క్యూ లైన్లు కొత్త సినిమా టికెట్ల కోసం కట్టిన క్యూ లైన్ల ను తలపిస్తున్నాయి. ఇచ్చే రెండు బస్తాల కోసం పొద్దంతా పడిగాపులు కాయాల్సి వస్తుంది. చివరికి తన దాకా వచ్చేసరికి యూరియా దొరుకుతుందో లేదో తెలియని పరిస్థితి. దొరకక పోతే తెల్లారి మళ్ళీ పొద్దున్నే వచ్చి లైన్లు కట్టాలి. ఒకవేళ దొరికినా ఇచ్చింది సరిపోక మళ్ళీ రావాలి. ఎన్ని ఎకరాలు సాగుచేసినా ఇచ్చేది మాత్రం ఒకటి రెండు బస్తాలు మాత్రమే. వరి సాగు చేసే రైతు మూడు దఫాల్లో యూరియా చల్లుతారు. నాట్లు పూర్తి అయినంక మూడు నాలుగు వారాల మధ్యలో ఒకసారి, 40 రోజులు దాటినాక రెండోసారి, పొట్ట దశలో మూడవ సారి యూరియా చల్లుతారు. ప్రస్తుతం పంటలు రెండవసారి ఎరువులు అందించే దశలో ఉన్నాయి. దాదాపు నెల రోజుల నుండి తిరుగుతున్నా సరిపడ యూరియా దొరకట్లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇలాగే కొనసాగితే, పలు దఫాలుగా పంటకు అందించే యూరియా దొరకకపోతే రైతుకు నష్టాలు, కష్టాలు తప్పవని ఆందోళన చెందుతున్నారు. అధికారులు కొరత లేదు మనకు రావాల్సి న వాటా వస్తుంది, ఇబ్బంది లేకుండా పంపిణీ చేస్తాం అని ప్రకటనలు ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రైతుల కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రాథమిక సహకార సంఘాల ద్వారా సరఫరా అవుతున్న యూరియా సరిపడా రాకపోవటంతో ఎప్పటికప్పుడు కొరత గానే ఉండటంతో సంఘాల వద్దకు రైతుల తాకిడి తగ్గటం లేదు. ఎన్ని ఎకరాలు సాగు చేసినా ఒక ఆధార్ కార్డుకు ఇచ్చేది రెండు బస్తాలే కావటంతో ఇంట్లో ఉన్న కుటుంబసభ్యులందరూ ఆధార్ కార్డులు, పట్టాదార్ పాస్ బుక్కులు పట్టుకొని క్యూ లైన్లలో నిలబడుతున్నారు. ఒకానొక సమయంలో రైతులకు గంటల తరబడి, రోజుల తరబడి వేచి ఉండి ఓపిక నశించి అధికారులపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్న పరిస్థితుల్లో ఉద్రిక్తత లు తలెత్తకుండా పోలీసు పహారా మధ్య, వారి పర్యవేక్షణ లో యూరియా





సరఫరా కొనసాగుతుంది. నెల్లిపాక సహకార సంఘ పరిధిలో రైతులు మూడు నాలుగు వారాల నుండి వేచి ఉన్నా దొరకని పరిస్థితి నెలకొంది. రైతుల నుండి ఒత్తిడి ఎక్కువ ఉండి, సంఘ కార్యాలయం వద్దకు తాకిడి పెరగటంతో మూడు నాలుగు వారాల నుండి క్రమ పద్ధతిలో పెట్టిన ఆధార్ కార్డులను కూడా బయటకు విసిరేసిన క్రమంలో వాగ్వాదం జరిగింది. దీనిని కప్పిపుచ్చుకోవటానికి రైతులకు పట్టాదార్ పాస్ బుక్ తప్పని సరి అని నిబంధనలు పెట్టారు. ఈ నిబంధనతో ఏజెన్సీ ప్రాంతంలో వున్న రైతులకు ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్నా హక్కు పత్రాలు లేని రైతుల నుండి పాలక వర్గంపై తీవ్రమైన వ్యతిరేకత ఎదురయ్యింది. ఆధార్ కార్డులు సీరియల్ అని పెట్టుకొని మళ్ళీ కొత్తగా పాస్ బుక్కులు అడుగుతున్నారు ఎందుకని, మేము వ్యవసాయం చేస్తున్నామో చెయ్యట్లేదో వచ్చి చూడాలని మారుమూల గ్రామాల నుండి ఇక్కడికి వచ్చేసరికి వున్న బస్తాలు అయిపోతున్నాయి అని, ఎరువులు సరఫరా చేయలేక రోజుకో డ్రామా కు తెర లేపుతున్నారని బాహాటంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా అడిగితే ఆ పార్టీ మీద ఈ పార్టీ, ఈ పార్టీ మీద ఆ పార్టీ యూరియా కొరతకు మీరంటే మీరని కొట్లాడుకోవడం కాదని, క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం చెప్పిన ప్రకారం యూరియా దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే యూరియా కొరత తీర్చాలని పలు పార్టీల రైతుసంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి
- వర్షాకాలం దృష్టా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి
- ముస్తఫానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం స్థానిక ముస్తఫానగర్ లోని పట్టణ ఆర్యోగ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కా న్ ్ప ల క ్ం ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. కుక్క, పాము కాటు మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. టిబి సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంతమందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసుకున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్ర భవన పరిస్థితి ని, ఏమైనా మరమ్మత్తులు అవసరమున్నది అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కె. రమేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.




## వినాయక నిమజ్జనానికి ప్రతిష్ట ఏర్పాట్లు

- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:**



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో వినాయక నిమజ్జన మహోత్సవం నేపథ్యంలో, ప్రజలు భక్తి శ్రద్ధలతో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసుకునే విధంగా, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టడం జరిగింది మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ సూచనల మేరకు మున్నేరు నది ఘాట్ ప్రదేశాల్లో ప్రత్యేకంగా క్రేన్‌లను ఏర్పాటు చేసి పెద్ద పరిమాణంలోని వినాయక విగ్రహాల నిమజ్జనం సురక్షితంగా జరగేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అవసరమైన రక్షణ పరికరాలు, లైఫ్ జాకెట్లు, తగినంత మున్సిపల్ సిబ్బందిని విధుల్లో నియమించి భక్తులు నిమజ్జనం చేసే సమయంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడడం జరిగింది. పోలీస్, ట్రాఫిక్, ఫైర్ విభాగాలతో సమన్వయం చేసి రాకపోకలు సాఫీగా సాగేందుకు కృషి చేయడం జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చినా ఎక్కడా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, సకాలంలో విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు సజావుగా అమలు చేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా, నిమజ్జన ప్రదేశాలలో ప్రత్యేకంగా శుభ్రత సిబ్బందిని నియమించి, నది పరిసరాల్లో వ్యర్థాలను తొలగించే చర్యలు కూడా ప్రారంభించబడ్డాయి. మున్సిపల్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు: "ప్రతి ఒక్కరు అధికారులు ఇచ్చిన మార్గదర్శకాలను పాటిస్తూ వినాయక నిమజ్జనం చేయగలిగితే, ఈ మహోత్సవం సురక్షితంగా, శాంతియుతంగా ముగుస్తుంది" అని తెలిపారు.

# తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యార్థులకు విద్యా ప్రమాణాలు అందేలా కృషి
- గురుపూజోత్సవలో జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**



సాంకేతికత ఎంత అందుబాటులో ఉన్న తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకమని, ఒక టీచర్ కి, ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థం ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా శనివారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. శ్రీపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. స్వాగత నృత్యం అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. కరోనా కారణంగా టీచర్ల యొక్క ప్రాముఖ్యత మనందరికి మరోసారి తెలిసిందని, కోవిడ్ సమయంలో పాఠశాలలను మూసి వేసి కంప్యూటర్ ద్వారా బోధన చేశామని, దాని ఫలితంగా పిల్లల విద్యా ప్రమాణాలు సగానికి పైగా పడిపోయాయని కలెక్టర్ తెలిపారు. పిల్లలలో పడిపోయిన ప్రమాణాలు పెంచేందుకు అనేక కార్యక్రమాలను విద్యా శాఖ ద్వారా అమలు చేస్తున్నామని అన్నారు. టీచర్ లేకుండా కేవలం ఆన్ లైన్ వీడియో ద్వారా మనం పిల్లలకు మంచి విద్య అందించలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. తరగతి గదులలో డిజిటల్ క్లాస్ రూమ్ అదనపు సౌకర్యం మాత్రమేనని, టీచర్లు మాత్రమే కేంద్రంగా తరగతి గదులు ఉండాలని కలెక్టర్ అన్నారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన గతంతో పోలిస్తే చాలా మెరుగైందని అన్నారు. పిల్లలు చదవడం, రాయడం, అనర్గళంగా మాట్లాడటం నేర్పించడంలో కొంత వెనుకబడి ఉన్నామని అన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులను ఇంప్రూవ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదులో రాష్ట్రంలో ఖమ్మం జిల్లా మొదటి స్థానంలో ఉందని, ఇదే స్ఫూర్తితో ఖమ్మం జిల్లా విద్యాశాఖ మరిన్ని మెరుగైన మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ కనీసం 80 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు. పిల్లలపై ఉపాధ్యాయులు చూపించే ప్రభావం జీవిత కాలం గుర్తుంటుందని అన్నారు. తన చిన్నతనంలో ఇంగ్లీష్ టీచర్ చూపించిన చొరవ కారణంగా, తాను నేడు కలెక్టర్ స్థాయికి ఎదిగానని అన్నారు. సమాజంలో చాలామంది జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ఉపాధ్యాయులకు లభించిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి నిర్వహించి దేశ రాష్ట్రపతి స్థాయికి సర్వేపల్లి రాధాకృష్ణ ఎదిగారని అన్నారు. రాష్ట్రపతి హోదా నిర్వహించిన తర్వాత గొప్ప ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి అని భావించి మహనీయులు అబ్దుల్ కలాం టీచర్ గా పని చేశారని అన్నారు. గత దశాబ్ద కాలంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేకుండా చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగ్గా రాణించేలా కృషి చేశారని ఆయన అన్నారు. నేడు 200 మందికి పైగా ఉపాధ్యాయులకు అవార్డు అందించడం సంతోషంగా ఉందని, ఈ అవార్డు ఉపాధ్యాయులపై మరింత బాధ్యత పెంచుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. దేశ నిర్మాణం తరగతి గదిలోనే ఉంటుందని అన్నారు. కలెక్టర్, ఎమ్మెల్సీ, మంత్రి, రాష్ట్రపతి పిల్లలైనా ఉపాధ్యాయుల వద్ద విద్యాబుద్ధులు నేర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో బాగా ప్రభావితం చేసిన ఒక ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. విద్యార్థులలో ఆసక్తి రేకెత్తించే ఉపాధ్యాయుల ఫలితంగా ప్రపంచంలో గొప్ప మార్పులు వచ్చాయని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన టీచర్లను ఘనంగా సన్మానించి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ దీక్ష రైనా, మండల విద్యా శాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిమ్మపుడి గ్రామంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- కోలహాలంగా కోలాట ప్రదర్శన
- అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం

**రఘునాధపాలెం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:**



రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామములో ఖమ్మం జిల్లా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ గుత్తా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భక్తులు కోలాహారంగా కోలాట బృందంతో డీజే లతో ఘనంగా గణేష్ నవరాత్రులు నిమజ్జన కార్యక్రమం విజయవంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం మండలం బిజెపి అధ్యక్షులు గుత్తా వంశీ, మాజీ వైస్ ఎంపీపీ గుత్తా రవి, గ్రామ వార్డ్ మెంబర్ గుండ్ల ముత్తయ్య భక్తులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు అందజేస్తాం**

**- జర్నలిస్ట్ డే వేడుకల్లో ఎమ్మెల్యే పాయం**

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 06:





ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజాస్వామ్యంలో మెరుగైన సేవలను ప్రభుత్వం అందించే నేపథ్యంలో జర్నలిస్టు సోదరుల సేవలు మరువలేని అని స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. జర్నలిస్టు డే సందర్భంగా శనివారం మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల జి వి ఆర్ ఫంక్షన్ హాల్ లో పినపాక పాత్రికేయుల సంఘం అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ జర్నలిస్టు డే వేడుకలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజల సమస్యలను పరిష్కరించే నేపథ్యంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేసే వ్యక్తులు జర్నలిస్టులన్నారు. వరదల, విపత్తుల సమయంలో ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ ఎంతో సహకారం అందించారన్నారు. మండల జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఇళ్ల స్థలాల మంజూరు కొరకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం పినపాక మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులైన ఐదుగురిని ఎంపిక చేసి వారికి జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందించారు. అనంతరం జర్నలిస్టు డే సందర్భంగా జర్నలిస్టులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇ బయ్యారం సీఐ వెంకటేశ్వరావు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో తాసిల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సునీల్ కుమార్, సీఐ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శృతి, ఎస్ఐ సురేష్, ఏపిఓ వీరభద్ర స్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ బృహస్పతి, ఉపాధ్యక్షులు కట్ట శ్రీనివాసరావు, ట్రెజరర్ మహేష్, సీనియర్ పాత్రికేయులు గంగాధర్, శంకర్, నాగేందర్, భాస్కర్, వ్యవస్థాపక అధ్యక్షులు భరత్, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.




## రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

**- టిబిఎం రాష్ట్ర నాయకులు గద్దల నాగేశ్వరరావు**

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6:



మార్వాడి హటావో, తెలంగాణ బచావో అనే నినాదంతో మార్వాడి గో బ్యాక్ ఉద్యమ నేపథ్యంలో తెలంగాణ బచావో మూమెంట్ (టి బి ఎం) వ్యవస్థాపకులు, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయుకులు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి నాయకత్వంలో ఈ నెల ఎనిమిదవ తారీఖున అనగా సోమవారం నాడు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయాలనీ మాదిగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ బచావో మూమెంట్ రాష్ట్ర నాయుకులు గద్దల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నాడు మండల కేంద్రంలో మాట్లాడుతూ మార్వాడి గో బ్యాక్, తెలంగాణ బచావో మూమెంట్ నిర్మాణం, ప్రజా సంఘాల పాత్ర అనే అంశాలతో ఈ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది అని అన్నారు. ఈ సమావేశానికి జిల్లాలో ఉన్న వ్యాపారస్తులు, ప్రజా సంఘాల నాయుకులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు

# సమసమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**- మణుగూరు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్ట్‌డే వేడుకలు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6 :





ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమసమాజ నిర్మాణంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నారని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. జర్నలిస్టుడేను పురస్కరించుకొని శనివారం మణుగూరు ఏరియా ఇల్లందుక్లబ్‌లో ప్రెస్‌క్లబ్ మణుగూరు వారు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మణుగూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, మణుగూరు సబ్‌డివిజనల్ పోలీస్‌అధికారి వి. రవీంద్రారెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కత్తి కన్నా కలం పదునైనదని, సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు ముఖ్యభూమికలుగా, అభివృద్ధి ప్రధాతలుగా, సమయపాలనతో సంబంధం లేకుండా పనిచేస్తూ అందిస్తున్న సేవలు ఎంతచెప్పినా తక్కువేనని పేర్కొన్నారు. మణుగూరు జర్నలిస్టులు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా తారతమ్యం లేకుండా ఒకే గూటి కింద ఐక్యతను చాటుకుంటూ జర్నలిస్టుడే వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించుకోగలగడం నేటి సమాజంలో మిగిలిన ప్రెస్‌క్లబ్‌లకు స్ఫూర్తిదాయకంగా, ఆదర్శదాయకంగా నిలుస్తున్నాయన్నారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ బేషజాలకు పోకుండా అధికారులు, ప్రజాప్రతినిధుల విధులను సమర్ధవంతంగా నిర్వహించేలా వార్తల ద్వారా దిశానిర్దేశం చేయాలని వారు అభిలాషించారు. విమర్శనాత్మకమైన వార్తలను సాదరంగా స్వాగతిస్తామని, ఇదే క్రమంలో ఆధారరహిత వార్తలు రాసి అబాసుపాలు కాకుండా కీలకసమయాల్లో ప్రజలకు, ప్రభుత్వాలకు సమన్వయ కర్తలుగా కొనసాగుతూ ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. వక్తల ప్రసంగాల అనంతరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జర్నలిస్ట్ డే కేక్‌ను కట్‌చేసి అధ్యక్ష, కార్యదర్శులు పిండిగ వెంకట్, మార్తి శ్రీనివాసరావు, కోశాధికారి షాబీర్‌పాషాలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నోరు తీపిచేశారు. కార్యక్రమంలో భాగంగా విశేషసేవలందిస్తూ జర్నలిస్టులుగా మణుగూరులో పనిచేస్తున్న మీడియా ప్రతినిధులను ముఖ్యఅతిధుల చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి. శ్రీనివాసరావు, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంపీవో పల్నాటి వెంకటేశ్వర్లు, ఏరియా ఎస్వోటూ జీఎం శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, మణుగూరు సీఐ పాటి నాగబాబు, ఎస్సై రంజిత్‌లతో పాటు మీడియా మిత్రులు హాజరయ్యారు.

## గిరిజన గ్రామాలలో రహదారుల ఏర్పాటుకు అనుమతులివ్వండి

**- పీసీసీఎఫ్ సువర్ణకు పినపాక ఎమ్మెల్యే పాయం వినతిపత్రం**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 06 :



ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్(పీసీసీఎఫ్) సువర్ణ శనివారం మణుగూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో పలు గిరిజన గ్రామాలకు, పంచాయతీలకు ప్రతిపాధించబడినటువంటి రహదారుల ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న అటవీశాఖ అనుమతులపై చొరవచూపాలని, త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రవాణా సౌకర్యం లేక గిరిజన ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అత్యంత కీలకమైన, తప్పనిసరైన విద్య, వైద్యం, మార్కెట్ వంటి సదుపాయాలను చేరుకోవడానికి నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మంజూరుచేసిన నిధులను వినియోగించి రహదారులు నిర్మించుకునేలా అటవీశాఖ అనుమతులు ఇవ్వవలసిందిగా కోరారు. నియోజకవర్గంలో ప్రతిపాధించిన 20రోడ్లను ఏర్పాటుచేసేందుకు వీలుకల్పించాలన్నారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా ఇటవల కాలంలో వార్తల్లో నిలుస్తున్న వెన్నల జలపాతం ప్రాంతాన్ని మరింతగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాధిస్తున్న ప్రాంతాన్ని పీసీసీఎఫ్ సువర్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ డాక్టర్ బి. భీమానాయక్, డీఎఫ్‌వో జి. కృష్ణగౌడ్, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మోహిద్దీన్, ఎఫ్ఆర్‌వో ఉపేంద్ర, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పర్యటించిన అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్‌శర్మ

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6 :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ కలెక్టరన సౌరబ్‌శర్మ శనివారం మణుగూరులో పర్యటించారు. పర్యటనలో భాగంగా మణుగూరు గుట్టమల్లారం రైతువేదిక నందు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారు. మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు తాతారావు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మణుగూరు డివిజన్‌లో రైతులు పండిస్తున్న వ్యవసాయ పంటలు, వారికి ప్రభుత్వం ఇస్తున్న పథకాలను సబ్‌కలెక్టర్‌కు వివరించారు. రైతుభీమా, రైతుభరోసా, పంటల నమోదు, పంటకోత ప్రయోగాలు, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయం, బయోచార్‌కోల్, కంపోస్ట్ తయారీ, మునగ సాగులతో పాటు ఎరువులు, పరుగు మందుల నాణ్యతపై వ్యవసాయశాఖ నిర్వహిస్తున్న పనులకు సంబంధించిన వివరాలను సబ్‌కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు, చటర్జీ, రాహుల్‌రెడ్డి, ఏఈవోలు కొమరం లక్ష్మణరావు, నాగేశ్వరరావు, హారిక, రమేష్, రమాదేవి, సౌమ్యలతో పాటు వ్యవసాయశాఖ సిబ్బంది సత్యనారాయణ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జవ్వాజి లక్ష్మీనారాయణ ఆశయాలను కొనసాగిద్దాం: వట్టం ఉపేందర్

**గుండాల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**

ఆదివాసి ఉద్యమ రథసారథి కీర్తిశేషులు జవ్వాజి లక్ష్మీనారాయణ ఏడవ వర్ధంతి సభను శనివారం మండల కేంద్రంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క సభ తుడుం దెబ్బ ఉపాధ్యక్షులు వజ్జ ఎర్రయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య ,రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్లు పాల్గొని మాట్లాడుతూ కీర్తిశేషులు జివాజి లక్ష్మీనారాయణ పీడిత ప్రజల పక్షపాతి నిరంతర ఉద్యమనేత పేద ప్రజల హక్కుల కోసం బందుకు పట్టి పోరాటం చేసిన వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్డ్ ఆరవ షెడ్యూల్డ్ లోని ఆదివాసి హక్కుల కొరకు తుడుం దెబ్బ స్థాపించిన వ్యక్తులలో లక్ష్మీనారాయణ ఒకరు. ఆదివాసి ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి. ఆదివాసి ప్రజల రక్షణ చట్టాలైన భూపతిలాయింపు నిషేధిత చట్టం వన్ బై 70 యాక్ట్ అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2026 మొదలగు చట్టాల అమలు కొరకు నిరంతరం ఉద్యమం చేసినారని గుర్తు చేశారు. ఆదివాసి విద్యార్థి ఉద్యమానికి పునాది వేసి విద్యార్థులను ఉద్యమంలో భాగస్వామ్యం కలిగించిన ఘనత ఆయనకు ఉందన్నారు. పాయం సత్యనారాయణ ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మాట్లాడుతూ జవ్వాజీ లక్ష్మీనారాయణ నిరంతర ఉద్యమ కార్యచరణ కలిగినటువంటి వ్యక్తి ఆదివాసీలు భారీ ప్రాజెక్టుల ద్వారా నిర్వాసితులు కాకుండా భారీ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా పోరాటం చేసినారు అట్లాగే పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక పోరాటం, గ్రీన్ హంట్ వ్యతిరేక పోరాటం, పోడు భూముల అక్కుపత్రాల పోరాటం మొదలగు పోరాటాలను ఎన్ని నిర్బంధాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు సాగాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల శ్రావణ్ కుమార్, కొడెం వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య, గుంపిటి వెంకటేశ్వర్లు, పుణెం శ్రీను, సిపిఐ ఎంఎల్ పార్టీ ఆవునూరి మధు, మాజీ ఎంపీపీ గుండాల ముక్తి సత్యం,దుగ్గారపు వీరభద్రం జిల్లా ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు , జిల్లా కార్యదర్శి, మోకాళ్ళ కన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు, సుర్ణబాక కిషనరావు, మహబాద్ జిల్లా కార్యదర్శి, చీమల శివ కుమార్,నాయకులు పోంబైన ముత్తయ్య కోరం సీతారాములు మాస్ లైన్ పూనెం మంగయ్య, తెల్లం రాజు,రమేష్, మోకాళ్ళ వీరస్వామి, తోలం గోపి కొమరం లక్ష్మికాంత,వాసం రామకృష్ణ, పెండకట్ల యాకయ్య, గుండాల మండల అధ్యక్షులు, గోవింద నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి మోకాళ్ళ మహేందర్,జవ్వాజి,జోషి, మరియు కుటుంబ సభ్యులు, మైనారిటీ , నాయకులు, ఎండి పాషా, ఎస్.కె సాయబ్,తదితరులు, పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలి

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**



కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లందర్నీ పర్మినెంట్ చేసి,కనీస వేతనం నెలకి26వేలు ఇవ్వాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.రాసుద్దిన్, కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్,ఐ ఎఫ్ టి యు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు రావూరి ఉపేందర్ రావు,డి.మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 7న హైదరాబాద్లో ఐఎఫ్టియు నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఇల్లెందు సి హెచ్ పి లో మరియు మండల పరిధిలోని బొజ్జాయిగూడెం హాస్టల్ వర్కర్ల వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సమానపనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,ఎనిమిది గంటల పనిని అమలు చేయాలని,పని స్థలాల్లో కార్మికులకు రక్షణ కల్పించాలని,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఈ సదస్సులో అన్నీ విభాగాల కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్,స్కీం కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆదెర్ల అంజయ్య,ఏరియా కమిటీ నాయకులుఏ.మహేందర్, సింగారపు శ్రీనివాస్ కార్మికులు పాల్గొన్నారు.




# జేకే5 ఉపరితల గని ఉద్యోగులను అభినందించిన జియం

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**




ఇల్లందు ఏరియా పరిధిలోని జెకె ఫైవ్ ఓసికి ప్రమాద రహిత ఓసిగా గుర్తింపు రావడంతో పాటు, ఓపెన్ కాస్ట్ కు ఫైవ్ స్టార్ రేటింగ్ వచ్చినందుకు ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మోహన్ ని జే.కే 5 ఓ.సి ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బొగ్గు ఉత్పత్తి కంపెనీలలో గల ప్రమాదరహిత గనులకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతి ఏడాది అందజేస్తున్న ఫైవ్ స్టార్ అత్యుత్తమ గనుల అవార్డుకు ఈసారి సింగరేణి ఇల్లందు ఏరియాలోని జవహర్ ఖని 5 ఓపెన్ కాస్ట్ గని ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే నూతన జేకే ఉపరితల గని కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా గనికి కేటాయించిన ఉత్పత్తితోపాటు రక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఇతర గనులకు ఆదర్శంగా నిలుస్తు ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సింగరేణికి మరింత మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ఏరియా డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.అజయ్ పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి : వై.వెంకన్న

**గుండాల సెప్టెంబరు 6 ప్రభాతవార్త :**





కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్లందర్నీ పర్మినెంట్ చేసి,కనీస వేతనం నెలకు26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరిగే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం గుండాల మండల కేంద్రంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. రెక్కలు తప్ప ఆస్తులు లేని ఈ కార్మికులకు కనీస వేతనాలు కూడ అమలు చేయడం లేదని విమర్శించారు. మురికిలో మునిగి వీధులను శుభ్రం చేస్తున్న సఫాయి కార్మికులకు హెల్త్ కార్డులు కూడా ఇవ్వకపోవడం చాలా విచారకరమని అన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 7న హైదరాబాదులో నిర్వహించే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు గడ్డం నాగేష్,తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చింత నరసయ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులుగా విద్యార్థులు

## - మార్గదర్శినిలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

**ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**




పట్టణంలోని మార్గదర్శిని పాఠశాలలో టీచర్స్ డే ని పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారారు. సెప్టెంబర్ 5 టీచర్స్ డే సెలవు రావడంతో శనివారం పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలను గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయ అనుభవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో గురుపూజోత్సవాన్ని నిర్వహించి తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్గదర్శన హైస్కూల్ ప్రిన్సిపల్ యాదగిరి రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వేల కట్టలేనిదని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా మారి విద్యార్థులకు విద్యాబోధన చేస్తారన్నారు. ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరు గౌరవించాలని తెలిపారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా టీచర్స్ డే, జర్నలిస్ట్ డే వేడుకలు

**గుండాల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**




ఉపాధ్యాయ దినోత్సవం, జర్నలిస్టు డే వేడుకలను మండల కేంద్రంలో శనివారం వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం, జర్నలిస్ట్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుండాల సీఐ ఎల్ రవీందర్ హాజరయ్యారు.ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పాత్రికేయులు పనిచేయాలని కోరారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే, జర్నలిస్టు డేని ఘనంగా నిర్వహించడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల శ్రవణ్, గుండాల ఎంఈఓ కే. పార్వతమ్మ టి టి డబ్ల్యూ ఆర్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ కృష్ణయ్య, ఎంపీపీ ఎస్ఎం రమేష్ మానాల ప్రభాకర్, మానాల ఉపేందర్, తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, అయిత శ్రీశైలం, అయిత నాగమల్లయ్య, అయిత పూజిత్, గోలి కిరణ్,తాటికొండ వీరన్న, భరత్ మండలంలో పనిచేస్తున్న పత్రిక విలేకరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పింఛన్లు పెంపుకై ఎంఆర్‌పిఎస్ కార్యాచరణ

దమ్మపేట, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):
వికలాంగుల పింఛన్లు పెంచేంతవరకూ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ రూపొందించినట్లు ఎంఆర్‌పిఎస్ నాయకులు తెలిపారు. శనివారం మండలంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పింఛన్లు పెంచుతారా లేదా రాజీనామా చేస్తారా అని డిమాండ్



చేశారు. పింఛన్ల పెంపే లక్ష్యంగా ఈనెల 8న కలెక్టరేట్ దిగ్బంధం, 12న తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల ముట్టడి, 20న ఎల్‌బినగర్ నుండి కోదాడ నేషనల్ హైవే వరకూ హైవే దిగ్బంధం, సెప్టెంబర్ 21 నుండి 26 వరకూ గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నిరవధిక దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలనిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు మాదిగ పిలుపునిచ్చారు.

## గెస్ట్ లెక్చరర్స్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):
అశ్వరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్స్ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేసేందుకుగాను అతిథి



అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్ గోపి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల కమిషనర్ ఆదేశాలు మేరకు 202526 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న పొలిటికల్ సైన్స్ (01), కామర్స్ (01), ఎకానామిక్స్ (01), హిస్టరీ (01), కెమిస్ట్రీ (1), బోటనీ (1) విభాగాలలో అతిథి అధ్యాపకుల నియామకం కొరకు ఈనెల 11న కొత్తగూడెం శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూ జరుగుతుందని అన్నారు. కావున అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులు ఉండాలని, నెట్, సెట్, పిహెచ్‌డి కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 9వ తేదీలోపు పూర్తి బయోడేటాతో పాటు జతచేసినసర్టిఫికెట్స్ అప్లికేషన్ ను సత్తుపల్లి జెవిఆర్ కళాశాలలో సమర్పించాలని పేర్కొన్నారు.

## మైనార్టీ స్కూల్‌లో డేటా ఎంట్రీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):
మండల కేంద్రం అశ్వారావుపేట పట్టణంలో గల మైనారిటీ బాలికల పాఠశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ ను అవుట్ సోర్సింగ్ పద్ధతి లో భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సంగీత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, కంప్యూటర్ పి.జి.డి.సి.ఏ అర్హత తో పాటు అనుభవం గల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభ్యర్థులకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తు తో పాటు, విద్యా అర్హత ధృవీకరణ పత్రాలు, ఆధార్ నకలు, రెండు ఫోటోలను నేరుగా పాఠశాల లో ఈ నెల 12వ తేదీ సాయంత్రం లోపు అందజేయాలని కోరారు. కావున ఆసక్తి గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు క్రింది ఫోన్ నెంబర్7337233879 కు సంప్రదించాలని తెలిపారు.

## పేటలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరభ్ శర్మ పర్యటన

### వ్యవసాయ కళాశాల క్షేత్ర సందర్శన

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరభ్ శర్మ శనివారం అశ్వారావుపేటలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ కళాశాలను సందర్శించి ముందుగా కళాశాల బోధన సిబ్బందితో ముఖాముఖి నిర్వహించి కళాశాల కార్యచరణ, కళాశాల యొక్క స్థాపన, అభివృద్ధి, వ్యవసాయ విద్యార్థుల కోర్సులు, వారికి భవిష్యత్తులో ఉన్నత



చదువులు, ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకున్నారు. ఆ తరువాత కళాశాలలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యవసాయ క్షేత్రాలను అన్నింటిని చూసి కళాశాల సిబ్బందిని అభినందించారు. వ్యవసాయ,ఉద్యాన పంటల్లో అంతర పంటల సాగు, పంటల వైవిధ్యం, నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు బోధన చేయడం, క్షేత్రస్థాయి అనుభవాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు. ఈ కళాశాల క్షేత్ర దర్శనలో



మామిడిలో దేశీ, విదేశ వంగడాల గురించి తెలుసుకోవడం, కొబ్బరిలో వివిధ అంతర పంటలు సాగు, క్షేత్రాల్లోని ప్రతి పంటకు క్యూఆర్ సంకేతికత జోడించి వ్యవసాయ విద్యని ఎంతో ఆసక్తికరంగా తెలియ జేసిన విధానాన్ని అభినందించారు. వ్యవసాయంలో రైతులు కేవలం సాంప్రదాయ పద్ధతుల్లో కాకుండా ఆధునిక పద్ధతుల్లో పంటల సాగు చేయాలని, అదనపు ఆదాయం కోసం నూతన సాంకేతికతను అవలంబించాలని కోరారు. అనంతరం జీవనియంత్రణ పరిశోధనశాల, పుట్టగొడుగుల పరిశోధనశాల, భూసార పరీక్ష కేంద్రం వీక్షించి, నాల్గొవ సంవత్సర విద్యార్థులు చేస్తున్న కార్యచరణనుపరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి అసోసియేట్ డిన్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కళాశాల బోధన సిబ్బంది ఎమ్ రాంప్రసాద్, శిరీష, శ్రావణ్ కుమార్, ద ప్రవంతి, జాంబమ్మ, జెమీమ, దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న వరంగల్ ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిషిప్ మేళా

సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :
ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ లో భాగంగా ఈ నెల 8 న హనుమకొండ ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వరంగల్ ములుగు రోడ్ లోని ఐటిలో హైదరాబాదు నుండి వివిధ ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని అన్నారు. ఈ క్రింది కోర్సుల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుంచి కంపెనీలలో అప్రెంటిషిప్ సెలెక్ట్ చేసుకోవడం తెలుస్తుంది అన్నారు. ఫిట్టర్, ఎలక్ట్రిషన్, టర్నర్, మేచినిస్ట్, వెల్డర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, మేచినిస్ట్ (గ్రాండ్స్) దర్, మరియు సిఓపిఎ ట్రేడ్ లకు అప్రెంటిషిప్ సెలక్షన్ ఉంటుందని, సెలెక్ట్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు నెలకు 12,000 నుండి 15 వేల వరకు స్టైఫండ్ ఇవ్వబడుతుందని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 8వ తేదీన సోమవారం హనుమకొండ ములుగు రోడ్ లోని ఐటిఐ క్యాంపస్ నందు తగిన అర్హతలతో కూడిన సర్టిఫికెట్లను తీసుకొని హాజరు కావలసిందిగా తెలియజేశారు.

# అశ్వారావుపేట వార్త

## ముసాయిదా పోలింగ్ బూత్ ప్రదర్శన

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త :



దమ్మపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీటీసీ, జడ్పిటిసిల ముసాయిదా ఫోటో ఎలక్ట్రల్ రోల్ మారియా ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం పోలింగ్ బూతులు తయారుచేసి ప్రదర్శించడం జరిగిందని ఎంపీడీవో రవీందర్ రెడ్డి తెలిపారు. ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్ని కల ముసాయిదా ఫోటో జాబితాపై ఈ నెల 8 వ తేదీన చర్చా వేదిక మం డల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహి ంచినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి మండల పరిధిలోని రాజకీయ పార్టీల నాయకులు సమావేశానికి హాజరు కాగలరని విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా గణేష్ శోభాయాత్ర

### రూ.2లక్షలు పలికిన లక్ష్మిగణపతి లడ్డు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త:
మండల కేంద్రం అశ్వారావుపేట బస్టాండ్ సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో 37వ వార్షికోత్సవ వేడుకల నేపధ్యంలో శనివారంస్వామివారి శోభాయాత్ర వైభవోపేతంగా జరిగింది. కాగా స్వామివారి సన్నిధిలో గత 10రోజులుగా విశేష పూజలందుకున్న లడ్డూను వేలంపాట నిర్వహించగా రూ. 2లక్షలకు స్థానిక విజయసాయి సెల్‌వరల్డ్ శీమకుర్తి జితేంద్ర పాడు దక్కించుకున్నారు. స్వామివారిని పూలతో అలంకరించి పట్టణ పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. రూ. 2లక్షలకు లడ్డూ పాడిన జితేంద్రను ఉత్సవ కమిటి, స్వామి మాలధారులతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి నిమజ్జనోత్సవాన్ని ఘనంగా జరిపారు. విచిత్రవేషధారణలతో, బాణసంచా కాల్చుతూ శ్రీ లక్ష్మి గణపతి స్వామివారి ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది.



**ఘనంగా నిమజ్జనాలు:** అదే విధంగా స్థానిక దండాబత్తుల బజార్‌లో ఏర్పాటుచేసిన గణనాధున్ని పట్టణ పురవీధుల్లో మేళ తాళాలతో, తీన్మార్ నృత్యాలతో, డప్పు వాయిద్యాలతో శోభాయమానంగా ఊరేగింపు జరిపారు. యువత, మహిళలు, చిన్నారులుపెద్ద సంఖ్యలో నిమజ్జనో త్సవం లో పాల్గొన్నారు. మండలంలోని తిరుమలకుంటలో 25వ వార్షికో త్సవం పురస్కరించుకొని ఉత్సవాలను ఘనంగా జరిపి శనివారం స్వామివారి సన్నిధిలో పూజలందుకున్న లడ్డూను వేలంపాట నిర్వహించగా జూపల్లి యువసేన సభ్యులు లడ్డూను రూ. 21,116లకు పాడుకొని కైవసం చేసుకున్నారు.





# పత్తికి, మద్దతు ధర ప్రకటించారు..దొండపాటి

కొణిజర్ల సెప్టెంబర్ 06 ప్రభాత వార్త:

ౖతులు పండించిన పత్తి పంటకు జాతీయ రైతుల కమిషన్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన సిఫార్సు చేసిన సమగ్ర సి+2+50 ఖర్చుల సూత్రాన్ని ఉపయోగించి క్వింటాలకు 10,075 రూపాయలు మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు శనివారం తనికెళ్ల సిపిఐ కార్యాలయంలో గుమ్మడేల్లి సైజేశ్వరరావు అధ్యక్షుతన జరిగిన రైతు సంఘ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగుమతులు సుంకాన్ని తొలగించడం వల్ల భారతదేశ అంతట 60 లక్షల పత్తి రైతు కుటుంబాల జీవన ఉపాధి మరింత దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు .బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వ్యవసాయ రంగాన్ని



దెబ్బతీసేందుకు రైతులపై కక్ష సాధింపు చర్యలను కొనసాగిస్తూ రైతులను ఆందోళన గురిచేస్తుందని ఆరోపించారుచేశారు తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను బిజెపి ప్రభుత్వమే కారణమని వారి పేర్కొన్నారు అకాల వర్షాలకు తుఫానులకు నష్టమైన పంటలకు నష్టపరిహారం అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని వారు ఆరోపించారు రైతుల వరి ధాన్యాన్ని కి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ ఇంతవరకు ఇవ్వపోవడం దురదృష్టకరమని వారు అన్నారు పండిన పెసలు ప్రభుత్వం మార్కెఫేడ్ ద్వారా కొనుగోలు చేయడానికి నిరక్ష ్యంల్లి చేయటం సరైన కాదని వెంటనే మార్క్ ఫేడ్ ద్వారా పెసర పంటను కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు పంటల భీమా పథకం లేకపోవడం వల్ల రైతులు తమ పంటలు కోల్పోయి ఆర్థికంగా అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారు విజ్ఞప్తి చేశారు రైతులు ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు ఖీ రీ లీ ఆధ్వర్యంలో ఈనెల 10న ఖమ్మంలో జరిగే సదస్సు ద్వారా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ సదస్సులో పోరాట కార్యచరణ రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారుఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు బాస నాగరాజు వ్యాసా వెంకటేశ్వర్లు పెద్దమల్ల రత్తయ్య సైదేశ్వర రావు రాములు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## వినాయక శోభాయాత్రలో మల్లి బాబు యాదవ్

కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాత వార్త:

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామం లోని కొత్త కాలనీసెంటర్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో,భారీ సెట్టింగ్ లతో గణేష్ నవరాత్రి ఉత్సవములు నిర్వహించారు.శనివారం గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయడానికి శోభాయాత్ర జరిగింది.ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. శాంతియుత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవములు జరిపిన కమిటీ సభ్యులను మల్లి బాబు యాదవ్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ గ్రామాలలో నగరాలలో పల్లెలలో గతంలో వినాయక మండపాలు కేవలం ఒకటి రెండు మాత్రమే ఉండేవి.కానీ నేడు ఒకే వీధిలో రెండు మూడు విగ్రహాలను నెలకొల్పడం చాలా మంచి సాంప్రదాయమైనప్పటికీ, ప్రశాంతమైనవాతావరణంలో ఉత్సవాలు జరిగితే సంతోషంగా ఉంటుందని, తెలిసి తెలియక కొంతమంది అల్లరి చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని, ఎక్కడ అలాంటి ఘర్షణకు అవకాశం ఇవ్వకూడదని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవాలని యువకులకు సూచించారు. గణనాథుడు కొలువైన రోజు నుండి గ్రామాలలో వాతావరణం అనుకూలంగా ఉండి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులో కుంటలు నిండిపోయాయని హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రోజులలో కూడా గణనాథుని ఆశీర్వాదాలు వల్ల గ్రామాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, భగవంతుని ప్రార్థిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ ని గణనాథునికి నీరాజనాలు సమర్పించారు.మీ అమ్మ దగ్గరకు వెళ్లి మళ్లీ



రావయ్యా అని, గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కు జై అంటూ నినాదాలతో గణనాథుని కి వీడ్కోలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్,మేకల లక్ష్మీ ్మనారాయణ,భూక్య నాగేంద్రబాబు,బాదావత్ నాగరాజు,బోడ గణేష్,గు గులోతు కిషన్,బోడ రాజు,పాడిబండ్ల ప్రసాద్, డేరంగుల తిరపయ్య,రాయల నాగ శంకర్,బోడ గణేష్,తురక బిక్షం,రాయల ఉపేందర్, తురక రవి,హరి , గొడుగు సాయి,మంజుల వెంకన్న, భాస్కర్, బత్తుల ఉమారాజు, మంజుల రామారావు,గంట శ్రీను, బత్తుల వెంకన్న,ఎంద్ర సత్యం, గుగులోత్ రవి, మహిళలు,యువకులు భారీగా పాల్గొన్నారు.

## అధిక దిగుబడి కోసం రైతులు నానో యూరియా వాడాలి

కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



వ్యవసాయ శాస్త్రవేత్తల సలహా ప్రకారం యూరియా వాడుటకు రైతులకు మార్గద ర్శకాలను కామేపల్లి ఏవో బి.తారా దేవి శనివారం సూచించారు.వరి నాటు వేసిన ప్పుడు మొదటి విడతగా ఎకరానికి 30 కేజీలు,30 రోజులకు రెండో విడతగా ఎకరా నికి 30 కేజీలు, 60 రోజులకు 3 విడతగా ఎకరానికి 30 కేజీలు వేసుకోవాలన్నారు. 2, 3 విడతల్లో అధిక దిగుబడి కోసం యూరి యాకు బదులుగా నానో యూరియా ను స్పే చేసుకోవచ్చునన్నారు.

### మిర్చి నాట్లు పై రైతులకు అవగాహన కల్పించిన ఏవో

మండలంలో ముమ్మరంగా మిర్చి నాట్లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులకు మిర్చి నాట్లలో అనుసరించాల్సిన మెలకులపై మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి శనివారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. పలు సూచనలు కూడా చేశారు.ఆరు వారాల వయసు గల మొక్కలను నాటుకోవాలని, ప్రొట్రేలు లలో నారు పెంచుకున్నట్లయితే నారు దృఢం గా పెరగడంతో పాటుగా నారు కుళ్ళు,పైర స్ తెగులు ఆశించే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.నారు నాటే విధానంలో సూచనలు పాటించాలని కోరారు.6 వారాల వయసుగల నారును 200 లీటర్ల నీటికి 400 గ్రాముల అజో స్పిరిల్లం +400 గ్రాముల ఫోస్ఫో బ్యాక్టీరి యా కలిపిన ద్రావణంలో 10 నుంచి 20 నిమిషాలు వేర్లు ముంచి నాటుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు ధరా వత్ సంతోష్,భూక్యా లకపతి,సపావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలలో లడ్డు వేలం పాటను దక్కించుకున్న ముస్లిం వ్యాపారి

కామేపల్లి,సెప్టెంబర్ 6 ప్రభాత వార్త:



గ్రామాల్లో హిందూ పండుగలు వస్తే ముస్లింలు ముస్లిం పండుగలు వస్తే హిందువులు ఐకమత్యంగా జరుపుకుంటా రని చెప్పడానికి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిద ర్శనంగా నిలిచాయి.కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయతీలో పలుచోట్ల వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా తొమ్మిది రోజులు పాటు నిర్వహించారు.శని వారం జరిగిన లడ్డు వేలం పాటలో మూడుచోట్ల లడ్డులను అత్యధికంగా వేలం పాట పాడి లడ్డూలను దక్కిం చుకున్నది ఇదే గ్రామానికి చెందిన ముస్లిం వ్యాపారి షేక్ రబ్బాని పాషా....వివరాలు ఇలా ఉన్నాయి.కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ లోని డిబి సెంటర్,ముదిరాజ్ బజార్, మీసేవ సెంటర్లలో వినాయక మండపంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా శనివారం నిర్వహించిన లడ్డు వేలం పాటలలో మూడుచోట్ల ముస్లిం వ్యాపారి షేక్ రబ్బనీ పాషా అత్యధిక ధరకు వేలంపాడి లడ్డూలను దక్కించుకున్నారు.మీసేవ సెంటర్ కి చెందిన వినాయక మండపం లోని వినాయకుడి చేతులోని లడ్డూను పదివేల రూపాయలకు అందరికంటే అధికంగా పాట పాడి దక్కించుకున్నారు. అదేవిధంగా డిబి సెంటర్, ముదిరాజ్ బజార్ లడ్డుల వేలం పాటను ఆయన అత్యధిక ధరకు పాడి దక్కించుకున్నారు.ఈ సందర్భంగా రబ్బానీ పాషా మాట్లాడుతూ ప్రతి ఏడాది వినాయక మండపాల్లో జరిగే పూజ కార్యక్రమాల్లో పాల్గొంటానని ప్రతి వినాయక విగ్రహ ఏర్పాటుకు తన వంతు ఆర్థిక సాయం చేస్తానని తెలిపారు.తనకు ఇలా చేయడం అలవాటుగా మారిందని చెప్పారు.గ్రామాల్లో కులమతాలకతీతంగా అందరూ కలిసి పండగలు, శుభకార్యాలు జరుపుకోవాలని సూచించారు.




## కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు



కారేపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

కారేపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయ ఉపాధ్యాయులకు నల్గురు ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. శనివారం ఖమ్మంలో కలెక్టరేట్‌లో కస్తూర్బాగాంధీ విద్యాలయాల ప్రతిభ ఆవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ వేడుకలో నూరుశాతం ఫలితాలు సాధించిన కారేపల్లి కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య, ఉత్తమ ఉపాధ్యాయులుగా కే.కవిత, జీ.విజయమమత, ఎం.విజయక్షి ్మ లను అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ శాలువతో సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డీఏవో

## నానో తో తక్కువ ఖర్చు అధిక ఫలసాయం

కారేపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

సింగరేణి మండలంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను జిల్లా



వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య శనివారం తనిఖీ చేశారు. ఎరువుల గోడౌన్ లలో ఉన్న ఎరువుల నిల్వలు, సేల్ రిజిస్టర్స్ ను పరిశీలిం చారు. సొసైటీలో యూరియా స్టాక్‌ను పరిశీలించారు. కోమట్లగూడెం సెల్ పాయింట్‌కు యూరియా అందిస్తామన్నారు. రైతులతో నానో యూరియా పై అవగాహన కల్పించారు. నానో యూరియా తక్కువ ఖర్చు అధిక ఫలసాయం వస్తుందన్నారు. యూరియా బదులు నానో యూరియా వాడకం చేయాలని సూచించారు. నానో టెక్నాలజీ తో నత్రజని వృద్దాకాకుండా ఆకు ద్వారా మొక్కకాండం వరకు చేరుతుందన్నారు. నానో యూరియా లిక్విడ్‌తో పురుగు మందు కలుపుకోని పిచికారి చేసుకోవచ్చన్నారు. రైతులు ఆలోచన మారాలని నానో యూరియా పై ఉన్న అపోహలు తొలగించుకోవాలని కోరారు. రైతులకు అవసరాలకు తగినట్లు ఎరువుల సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. డీఏవో వెంట ఏఈవో బీ.నరేష్ తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా శ్యామ్ లాల్

కారేపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యా యుడిగా ఎన్నికైన పేరుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు బానోతు శ్యామ్ లాల్ ను శనివారం అదనపు కలెక్టర్ శ్రీజ శాలువతో సన్మానించి ప్రశంసా పత్రము మెమెంటోను అందజేశారు..భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన బానోత్ శ్యామ్ లాల్ పేరుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యతమైన విద్యను అందించడంతోపాటు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు చేస్తున్న కృషికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. మండలంలో ఏ పాఠశాలలో లేనివిధంగా విద్యార్థులు అత్యధిక సంఖ్యలో 71 మంది విద్యార్థులు ఉండగా దానితోపాటు మంచి విద్య బోధన అందిస్తున్నారని.వృత్తిపట్ల నిబద్ధత పని చేస్తూ విద్యార్థుల ప్రేమను, అధికారుల మన్నలను పొందుతున్నారు, శ్యామ్ లాల్ కు జిల్లా ఉత్తమ అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# సత్తుపల్లిలో అంగరంగ వైభవంగా గణనాధుల ఊరేగింపు...

**- బేతుపల్లి చెరువులో గణనాథుల నిమజ్జనాలు...**

**- పట్టణంలో వివిధ వేషధారణలతో కోలాటం**

**నృత్యాలతో గణనాధులు ఊరేగింపు**

*సత్తుపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :*





వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ కోదండరామ ఆలయ ప్రాంగణం ఆలయంలో,పలు వీధులలో ఏర్పాటుచేసిన గణపతి మండపాలలో 11 రోజులు పాటు గణనాథుని పూజలు అందుకొని ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలోశుక్రవారం గణనాథుల్ని పట్టణంలో అంగరంగ వైభవంగా ఊరేగింపులు నిర్వహించి బేతుపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. పట్టణంలోని శ్రీ కోదండ రామాలయ ఆలయ ప్రాంగణంలో మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి సత్తుపల్లి గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో 16వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాలు, ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ కో చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో 11 రోజులపాటు గణనాధునికి అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం గణనాధుని మండపం దగ్గర నుంచి పట్టణంలోని ప్రత్యేక వాహనంలో రాజమండ్రి నుంచి తెప్పించిన వివిధవేషదారుల ముందు వర్షంలో నిలబడగా కోలాటం నృత్యాలతో ఊరేగింపుతో గణనాధుని బేతుపల్లి చెరువు వద్దకు వెళ్లి రాత్రి స్వామివారిని ఉత్సవ కమిటీ బాధ్యులు కిరాణా మర్చంట్స్ కళ్యాణ మండపం అధ్యక్షులు గుడిమెట్ల గాంధీ, వాసవి క్లబ్ అధ్యక్షులు సరాబు శివనాథ ప్రభు, నీలాద్రి ట్రస్ట్ బోర్డు మెంబర్ గంగిశెట్టి గంగాధర్ జగదీష్ కుమార్, ఆర్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండు ఉమామహేశ్వరరావు, రతి కంటి సత్యబాబు, పోలిశెట్టి శివకుమార్, దోసపాటి ప్రసాద్, గుండు శ్రీనివాసరావు, సత్యనారాయణ,కిషోర్, రామకృష్ణ,ప్రసాదు, సతీష్, వినయ్ కుమార్,తదితరుల ఆధ్వర్యంలో నిమజ్జనం చేశారు. అలాగే జేవియర్ పార్క్ ఎదురుగా మనగుడి ప్రసన్న గణపతి మండపంలో 11 రోజులు పాటు గణనాధుని పూజలు అందుకొని ఉత్సవ కమిటీ కూసం పొడి శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ బాధ్యులు ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేక వాహనంలో పట్టణంలో వివిధ వేషధారణ లు మధ్య ఊరేగింపుగా వచ్చి రాత్రి బేతుపల్లి చెరువులో గణనాధుని నిమజ్జనం చేశారు.

**- ఏసిపి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు...**

గణేష్ నవరాత్రులు ఉత్సవాలు ముగించుకొని చివరి రోజైన శుక్రవారం మండపాల్లో నుంచి గణనాథులు ప్రత్యేక వాహనాలు ద్వారా బేతుపల్లి చెరువులో నిమజ్జనం చేయటానికి నిర్వాహకులకు ఇబ్బందులు లేకుండా ఏసిపి అని శెట్టి రఘు, ఆధ్వర్యంలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తన సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెరువు వద్ద తాసిల్దారు పున్నం సత్యనారాయణ,మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, తన సిబ్బందితో భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరక్కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు.

# బేతుపల్లి చెరువు వద్ద ఆరోగ్య శాఖ ప్రత్యేక ఏర్పాట్లు...

*సత్తుపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :*



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల్లో 11 రోజులు పాటు గణనాథులుపూజలు అందుకొని శుక్రవారం మండల పరిధిలోని వేతుపల్లి చెరువు వద్ద నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా ముందు జాగ్రత్తగా ఆరోగ్య శాఖ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లా 108 సర్వీస్ ప్రోగ్రాం మేనేజర్ పాటి. శివకుమార్ ఆధ్వర్యంలో, ఎమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటివ్ అవులూరి. దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో భక్తుల సౌకర్యార్థం ఎమర్జెన్సీ సమయంలో వేంసూరు 108 వాహనాన్ని చెరువు దగ్గర ఏర్పాటు చేశారు. పూర్తిగా నిమజ్జనం అయ్యేంతవరకు ఎటువంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన ఎదుర్కొనేందుకు ఆదుకునేందుకు చెరువు దగ్గరే ఉండి ఫర్వేక్షించారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ తేనేటి.మురళీకృష్ణ పైలట్ షేక్ అన్వర్ డ్యూటీ లో విధులు నిర్వహించారు.

# జేవిఆర్ఓసిలో లైట్ మోటార్ వెహికల్ రిపేర్ షెడ్..

**- షెడ్ను ప్రారంభించిన సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వరావు..**

*సత్తుపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :*




సత్తుపల్లి జేవిఆర్ ఓపెన్ కాస్ట్ నందు కోటి రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన లైట్ మోటార్ వెహికల్ రిపేర్ షెడ్ నుకొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు సమక్షంలో సింగరేణి డైరెక్టర్ ( పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏదైనా వాహనం రిపేరుకొస్తే త్వరితగతిన రిపేరు చేసి ఇవ్వాలని అదే విధంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరీక్షించి ఫిట్నెస్ ఇవ్వాలని ఏదైనా చిన్న ఇబ్బంది ఉన్నట్లయితే వెంటనే సరి చేసుకోవాలని ఆ సమస్య అంతటితో ఆగకుండా వాహనం పనిచేయటం ఆగిపోతుందని దానివల్ల సంస్థకు నష్టం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. అందువల్ల అధికారుల వాహనాలను ఎప్పటికప్పుడు కండిషన్లో ఉంచుకోవాలని, వాహనాలు నడిపేటప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని,, ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని, ఎప్పటికప్పుడు రక్షణ దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని డైరెక్టర్ వెంకటేశ్వరావు సూచించారు. సింగరేణి సంస్థ బొగ్గు రంగాల్లోనే కాకుండా విద్యుత్తు, సోలార్ విద్యుత్తు,బంగారం, రాగి, కనిజాల,అన్వేషం లాంటి రంగాల్లో అడుగుపెట్టి ముందంజలో ఉందన్నారు. ఉద్యోగులు అందరూ ఈ సంవత్సరం నిర్దేశించిన 72 మిలియన్లటన్నుల బొగ్గు రక్షణతో తీయాలని, క్వాలిటీ బొగ్గు ఉత్పత్తిజెసి వినియోగదారులకు రవాణా చేయాలని డైరెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జేవిఆర్ ప్రాజెక్ట్ అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఏజీఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎస్ ఓ ఎమ్ జి కళ్యాణ్ రామ్, ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాసరావు, వినయ్ కుమార్,ఎంరామారావు,గుర్తింపు పొందిన యూనియన్ నాయకులు దారా భీమయ్య, ఎండి రజాక్, వెల్ఫేర్ అధికారి దేవదాస్, అధికారులు పలు హాజరైన వారిలో ఉన్నారు.




## గంగమ్మ వాడికి గణపయ్య

*కల్లూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*



కల్లూరు సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో, గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగించుకొని శనివారం నిమగ్న కార్యక్రమంలో, కొమ్ము డాన్స్, మహిళలతో కోలాటం, డప్పుకు లు సన్నాయి, వాయిద్యాలతో ఆహ్లాదకరంగా ఊరేగింపు కార్యక్రమం నెరవేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ధారా రంగ, మాజీ జెడ్పీటిసి లక్కినేని రఘు, చింతపల్లి నాగరాజు, చింతపల్లి, నరసింహారావు, రామకృష్ణ, తావిటి సత్యం, ఊటుకూరు రాము, ప్రసాద్, వడ్డీ రంగ గణేష్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు రామాంజనేయులు, మహిళలు, పిల్లలు, భక్తులు, పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య ఉపాధ్యాయులకు సన్మానం

*కల్లూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్య ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఆర్యవైశ్య ప్రభుత్వ ఉపాధ్యాయులు పదవి విరమణ పొందిన ఆర్యవైశ్య ఉపాధ్యాయులకు సైతం ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఘన సన్మానం చేశారు.

## నూతన డైరెక్టర్‌కు సన్మానం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*



సింగరేణి బిసి అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్పొరేట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన మోకాళ్ళ తిరుమలరావు డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువతో సన్మానించి పూలగుచ్చములు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ లైసెన్ ఆఫీసర్ వేముల మురళి డిజిఎం, సింగరేణి బీసీ అండ్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమీరిశెట్టి నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు వెన్నం వెంకటేశ్వరరావు, నల్ల పూరి రమేష్, ప్రధాన కార్యదర్శి కెవి ప్రకాష్, ఉపప్రధాన కార్యదర్శి సెంట్రల్ కమిటీ సభ్యులు శ్రీ వెంకట స్వామి చింతకింద శ్రీనివాస్, పి శంకర్, జె వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, బ్రాంచ్ కమిటీ నాయకులు వెంకటరమణ సెంట్రల్ వర్క్ షాప్ శ్రీ వేణు మెయిన్ వర్క్ షాప్ రామ్ చందర్ శ్రవణ్ కుమార్ గౌడ్ సంతోష్ మహిళా కమిటీ సభ్యులు శ్రీ ప్రియాంక ఆశా దేవి అనూష తదితరులు పాల్గొన్నారు.

## సాయికిరణ్ మృతి పట్ల బీఆర్ఎస్ నాయకుల నివాళి

**కూసుమంచి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన నూకల మల్లయ్య కుమారుడు దురదృష్టవశాత్తు బలవన్మరణం చెందగా



మండలంలోని బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. శనివారం నూకల మల్లయ్య ఇంటివద్ద ఉంచిన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లయ్య కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని భగవంతున్ని కోరుకున్నట్లు వారు తెలిపి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, జిల్లా నాయకులు మల్లిడి వెన్నెకన్న, మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్, మాజీ సర్పంచ్ బానోత్ కిషన్ నాయక్, సోషల్ మీడియా బాధ్యులు వడ్యా బాలకృష్ణ, దాసరి వెంకన్న, షేక్ ఆలీ, మంద ప్రసాద్, మక్కాపల్లి రామకృష్ణ, భారి రమేష్, కట్ల నాగేశ్వరావు, నలగాటి నాగయ్య, ఆడెపు సతీష్, బుర్ర శీను, దామళ్ల కోటి, స్థానిక నాయకులు, పాల్గొన్నారు

## ఘనంగా వినాయక నిమజ్జనోత్సవ వేడుకలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):**
వినాయక చవితి నవరాత్రోత్స వాలను పురస్కరించుకుని చివరి ముగింపు రోజైన శనివారం నేలకొండపల్లి నందు వివిధ కూడళ్ళు, వీధులలో ఏర్పాటు






చేసిన గణేష్ విగ్రహాలను నిర్వాహకులు యువకులు, మహిళలు మేళ్ళ తాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాట బృందాలతో నృత్యాలు చేస్తూ గులాలు, రంగులు చల్లుకుంటూ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. గణపతి బప్పా మోరియా, గణేష్ మహరాజ్ కు జై అంటూ భక్తులు, పిల్లలు, యువతి, యువకులు నినాదాలు చేస్తూఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలోని అన్ని వీధుల్లోని వినాయకుని ప్రతిమలను ఊరేగింపుగా తీసుకొని గ్రామం వెలుపగల బాలసముద్రం చెరువు నందు నిమజ్జనం చేశారు. అలాగే, మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కూడా భక్తులు అత్యంత ఘనంగా వినాయక నిమజ్జనోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## సెప్టెంబర్ 8న జరగబోయే కలెక్టర్ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయండి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
పాల్వంచ సిఆర్ భవన్ సిపిఐ కార్యాలయం నందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాల్వంచ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ... సోమవారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు పాల్గొను నాయకులు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనం నేని సాంబశివరావు. సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్. సాబీర్ పాషా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కల్లూరి వెంకటేశ్వరరావు. తదితర రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారు కావున యొక్క ధర్నాని జయప్రదం చేయగలరు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8వ తారీఖున కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి ఈనాడు పేదలు వ్యవసాయ కార్మికులు ఆదివాసీ ప్రజలు తెలంగాణ ప్రభుత్వంలో గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం వలన తీవ్రంగా నష్టపోతున్నారు. పేదలకు ఇచ్చినటువంటి హామీలు




ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహలక్ష్మి వృద్ధాప్య వితంతు మరియు వికలాంగుల పెన్షన్ల అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాము. ముఖ్యంగా వీటితోపాటు గ్రామీణ ప్రాంతాలలో అనునిత్యం ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలు తమ దినసరి వేతనాలు 100 రోజులు ఉండటం వలన అటు తర్వాత మిగిలిన రోజులలో చేతినిండా పని లేక ఆకలితో అలమటిస్తున్నారు గనుక కేంద్ర ప్రభుత్వం ఇట్టి ఉపాధి హామీ పనులను 100 రోజుల నుండి 200 రోజులకు పెంచాలని ఉపాధి హామీ బడ్జెట్ను తగ్గించకుండా మరింతగా పెంచాలని అలాగే రోజువారి వేతనం ఒక సామాన్య ప్రజలకు ఈరోజు పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు కనుగుణంగా 700 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే ఆదివాసీలకు జీవనాధారం. అడవి చెట్టు పుట్ట పోడుభూమి పై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. సాగు చేసుకున్నటువంటి భూములకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వకపోగా సాగు చేసుకుంటున్న టువంటి పోడు భూములలో ఫారెస్ట్ అధికారులు ప్రవేశించి దౌర్జన్యం చేస్తూ ఏపుగా ఎదిగిన పంటలను ధ్వంసం చేస్తూ వారి పొట్ట మీద కొడుతూ జీవనాధారం లేకుండా చేస్తున్నారు అటువంటి చర్యలు వెంటనే మానుకోవాలని ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గుండాల నాగరాజు. ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు వేములపల్లి శ్రీను ఆవుల సతీష్ అల్లి వెంకటేశ్వర్లు బోడ బీమా నాయక్ అంగోత్ బాలాజీ అద్దం భీమయ్య మడకం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### -ఐవైసి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

**రుద్రంపూర్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. నవరాత్రులు పూజలు అందుకుని నిమజ్జనానికి తరలి వెళ్ళడానికి సిద్ధమవుతున్న వినాయకుడిని దర్శించుకున్నారు. సుజాతనగర్ మండలం నిమ్మలగూడెం, గరీబ్ పేట, కొత్తగూడెం కార్పొరేషన్ పరిధి రామవరం ప్రాంతాల్లోని మండపాల్లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందించాలని విఘ్నేశుడిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు గులాం మతిన్, కసనబోయిన రామ్మూర్తి, సుజాతనగర్ మండల అధ్యక్షులు వాంకుడోత్ శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.






## కుక్కల దాడిలో లేగదూడ మృతి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):**
చెరువుమాధారం గ్రామం నందు వీధి కుక్కల దాడిలో లేగ దూడ మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన తెల్లగొర్ల అనిల్ అనే రైతుకు చెందిన లేగ దూడను శనివారం వీధి కుక్కలు దాడి చేసి చంపేశాయి. అప్పుడే పుట్టిన లేగ దూడ ను పశువుల కొట్టంలో పడుకోబెట్టారు. ఒక్కసారిగా వీధి కుక్కల గుంపు వచ్చి లేగదూడను ఈడ్చుకుంటు తీసుకెళ్లాయి. గుంపు అంతా కలిసి చంపేశాయి. అంతే కాకుండా మరి కొన్ని పశువులను పరుగులు తీయించాయని స్థానికులు పేర్కొన్నారు. తక్షణమే అధికారులు స్పందించి వీధి కుక్కల బెడదను నివారించాల్సిన అవసరం ఎంతో ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.



## జీళ్లచెరువులో వెల్లివిరిసిన మతసామరస్యం..

### వేలంపాటలో లడ్డూ దక్కించుకున్న ముస్లిం యువకుడు

**కూసుమంచి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలంలోని జీళ్లచెరువు గ్రామంలో మతసామరస్యం వెల్లివిరిసింది. గ్రామంలోని బొడ్రాయి బజార్ లో ఏర్పాటు చేసిన వినాయక



విగ్రహం వద్ద శనివారం లడ్డు వేలం పాటను నిర్వహించగా ముస్లిం యువకుడు షేక్ నాగుల్ మీరా రూ.20వేలకు పాటను కైవసం చేసుకున్నాడు. దీంతో గ్రామస్తులు నాగుల్ మీరా సాహెబ్ కు అభినందనలు తెలిపారు. మతసామరస్యానికి అద్దం పట్టే విధంగా జీళ్లచెరువు గ్రామంలో కులమతాలకు అతీతంగా అందరం కలిసి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబాల వెంకన్న, పెండ్ర అంజయ్య, షేక్ సైదులు, బెజవాడ శ్రీకాంత్, ముద్రబోయిన వెంకటనారాయణ, పంజాల రాజేష్, ఐతగాని రంగయ్య, ముద్రబోయిన వీరబాబు, ఐతగాని వీరభద్రం, కొండం వెంకన్న, కొండం యాదగిరి, యశ్వీత, మోనిక, సాయి ప్రియా, వినీత, సాయిశ్రీ, ఉషా, అశ్వీత్, శిరిషా, హర్షిణి, లక్ష్మి, రాంచరణ్, రేష్మ, హర్షిత, రోహిణి, కావ్య, చరణ్య, రేహానా, రష్మిక, నవనీత్, పాల్గొన్నారు.

# భద్రత కట్టుదిట్టం.!

### గణేష్ నిమజ్జనానికి పోలీసుల భారీ భద్రత ఏర్పాట్లు

### పోలీస్ పహారాలో ప్రశాంతంగా ముగిసిన నిమజ్జన కార్యక్రమం

### పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. పోలీసు, విధ్యుత్ , మున్సిపల్ , ఆర్ !! బి, వైద్య, పంచాయతీ, ఫైర్ ,రెవెన్యూ, మత్స్యశాఖ తదితర శాఖల అధికారుల ప్రణాళికాబద్ధంగా చేపట్టిన చర్యలతో వందలాది వినాయక విగ్రహాలు గంగమ్మ ఒడిని చేరాయి.శోభాయాత్ర ప్రారంభమైన అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య కల్వొడ్డు మున్నేరు ఘాట్ ను సందర్శించారు.శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించి అడుగడుగునా యాత్ర సాగుతున్న తీరును సీనియర్ పోలీసు అధికారులు అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు లు ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ కిందిస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేసారు.ప్రతి గణేష్ మండపానికి పోలీసు శాఖ వరుస సంఖ్య కేటాయించగా అందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ అనుసరించి పోలీసులు సూచించిన ప్రకారం శోభాయాత్రలో విగ్రహాలు ముందుకు సాగాయి. శాంతి భద్రతల విఘాతం కలగకుండా ముందుగానే ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ



ఘటనలు చోటు చేసుకోకుండా సుమారు 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. సామాన్య ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లేందుకు వీలుగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో పకడ్బందిగా చర్యలు చేపట్టారు. ప్రకాష్ నగర్ మున్నేరు వద్ద అడిషనల్ డీసీపీ లు కుమారస్వామి, విజయ్ బాబు బందోబస్త్ పర్యవేక్షి ంచారు. మున్నేరు కాలువొడ్డు,ప్రకాష్ నగర్, ఇతర నిమర్జనం ఘాట్లను పోలీస్ కమిషనర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల డ్రైవర్లను డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు సైతం నిర్వహించారు.

బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులు సిబ్బందితో అడిషనల్ డీసీపీ ప్రత్యేక సమావేశం.

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనం, బందోబస్తుల్లో పోలీస్ విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని వాసవి ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ .. నిమజ్జనం సందర్భంగా భక్తులు/సందర్శకులు క్షేమంగా తిరిగి వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్త్ నేపథ్యంలో సిబ్బందికి అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. విద్యుత్ శాఖ, మున్సిపల్ , పంచాయతీ రాజ్ , మత్స్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా ట్రాఫిక్ నిర్వహణ వుండాలని అన్నారు. ఊరేగింపు, నిజమజ్జనాల సమయంలో మద్యం సేవించడం, సాధారణ జన జీవనానికి ఇబ్బంది కలిగించడం, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు, నిజ మజ్జనాల నిర్వహణపై మార్గదర్శకాలు పాటించాలని స్పష్టం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకూ తావు లేకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఏసీపీ సంబరాజు, సుశీల్ సింగ్, సిఐ కరుణాకర్ పాల్గొన్నారు.

## తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్‌గా ఖమ్మం దేవరపల్లి జాతీయరహదారి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**నవంబర్ నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి**

**ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేసిన మంత్రి**

ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. మంత్రి, అధికారులకు, ఏజెన్సీ లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజై న్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆర్ఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేస ుకుంటూ ఆర్ఓబి త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్డు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కల గకుండా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గి న నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మా ణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమి టీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు మేడా రం వెంకటేశ్వర్లు కమర్థపు మురళి కాంగ్రెస్ నాయకులు ఆళ్ల అం జిరెడ్డి మం దరపు మనోహర్ ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బైబై గణేశా.. గణపతికి వీడ్కోలు..

**గణపతి పప్పా మోరియా..**

**జైబోలో గణేష్ మహారాజుకి జై..**

**కొలాహలంగా వినాయక శోభయాత్రలు**

**నేత్రపర్వంగా మున్నేరు. ప్రకాష్ నగర్ బ్రిడ్జిలో నిమజ్జవేడుకలు**

**వెయ్యికి పైగా నీట మునిగిన వినాయక విగ్రహాలు**

**జనసంద్రమైన మున్నేరు బ్రిడ్జి**

**అర్ధరాత్రి వరకు 9క్రేన్లతో నిమజ్జనోత్స వాలు**

ఖమ్మంకల్చరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలో నవరాత్రి పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జనానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం రంగు రంగు విద్యుత్ దీపాలు. వివిధ రకాల పూలతో ఆకర్షణీయంగా ముస్తాబు చేసిన వాహనాల్లో ఆసీనులై మున్నేటికి తరలుతున్న గణేషులకు అడుగడుగున భక్త జనంచేసిన జైబోలో గణేష్ మహారాజుకి జై.. గణపతి పప్పా మోరియా అంటూ చేసిన జయజయ ధ్వనులు ఆబాల గోపాలాన్ని ఉర్రుతాలు ఊగించింది. 9రోజులుగా వివిధ ఆకృతిలో కొలువైన లంబోధరుడుకి భక్తులు ఆటపాటలతో శనివారం వీడ్కోలు పలికారు. ఒకరిని మించి ఒకరు మండపాల నిర్వాహకులు శోభాయాత్రలు ప్రారంభించారు. నిమజ్జనం సందర్భంగా నగర పురవీధులు సందడిగా మారాయి.గణేష్ నామస్మరణతో మారుమ్రోగాయి. చిన్న, పెద్ద, ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు వినాయకుడిని ఊరేగిస్తూ డప్పు వాయిద్యాలతో, నృత్యాలు చేస్తూ, టపాసులు కాలుస్తూ శోభాయామానంగా నిమజ్జన వేడుకలు చేశారు. వివిధ వేషధారణలతో వినాయకుడి ఎద పలువురు చేసిన విన్యాసాలుచూపరులను ఆకట్టుకున్నాయి. సకల దేవత గణాలకు అధిపతైన గణనాయకున్ని భారీ మండపాలు, ఆకర్షణీయమైన సెట్టింగ్లు, చలువ పందిళ్లలో గత నెల 27భాద్రపద శుద్ధ చవితినాడు కొలువు చేసిన ఉత్సవ కమిటీలు, భక్త బృందాలు, భక్తులు నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి గణపయ్యను ప్రసన్నం చేసుకున్నారు. సరస్వతికుంకుమ పూజలు, హోమాలు, అన్నదానాలు నిర్వహించారు. ఆయా మండపాలల్లో కొలువుదీరిన హేలను ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాలతో, నృత్యాలతో, తీన్మార్ చప్పుళ్ళతో పురవీధుల గుండా శోభాయాత్రను కొనసాగించారు. ఖమ్మం నగరంలో సుమారు 600కి పైగా భారీ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కాల్వఒడ్డు మున్నేరు వరకు శోభాయాత్రను నేత్ర పర్వంగాఉత్సవ సమితి ఆధ్వర్యంలో గాంధీచౌక్ వద్ద సామూహిక నిమజ్జన గణేష్ శోభాయాత్ర హిరంగ



సభను ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం విగ్రహాల వద్ద పూజలు జరుపుకొని పోలీసు అధికారులు రూపొందించిన రూట్ మ్యాప్ ప్రకారం నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి గా గాంధీచౌక్కు చేరుకున్నాయి. వీడ్కోలు బహిరంగ సభ వేదికపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు మేయర్ పూనుకోలు నీరజ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సిపి సునీల్ దత్ ఉత్సవం కమిటీ వినోద్ లోహోటియా కీసర జైపాల్ రెడ్డి పాల్గొని ఊరేగింపులకు స్వాగతం పలుకుతూ మాట్లాడారు. ఆధ్యాత్మిక భావనను పెంచేందుకు వినాయక పండుగ ఊరేగింపులు ఉపయోగపడతాయన్నారు అనంతరం మున్నేరు ఘాటు వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 13 క్రేన్లతోనే అలాగే ప్రకాశ నగర్ ఘాటు వద్ద మూడు క్రేన్లు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ఘనంగా నిమజ్జనం చేశారు

## కామ్రేడ్ వెంకటరెడ్డి స్ఫూర్తితో వర్గ పోరాటాలు సాగించాలి

### -సిపిఎం ఆధ్వర్యంలో శ్యామల వెంకటరెడ్డి 29వ వర్థంతి సభ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

అమరజీవి కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి స్ఫూర్తితో వర్గ పోరాటాలు సాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి పిలుపునిచ్చారు. భద్రాచలం ఉమ్మడి డివిజన్ నాయకులు, రైతు సంఘం నేత అమరజీవి కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి 29వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా వెంకటరెడ్డి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్, ఎంవిఎస్ నారాయణలు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలు అర్పించిన మహానేత కామ్రేడ్ వెంకటరెడ్డి అని అన్నారు. అనేకసార్లు నక్సలైట్లు దాడులు జరిపినా, పార్టీకి రాజీనామా చేయకపోతే ప్రాణాలు తీస్తామని బెదిరించినా బెదరక నమ్మిన సిద్ధాంతంకు కట్టుబడి పార్టీ అభివృద్ధి



కోసం కృషి చేశారన్నారు. భద్రాచలం డివిజన్లో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం, దళారుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. వ్యవసాయ కార్మికులు కూలి రేట్ల కోసం సాగించిన పోరాటానికి బాసటగా నిలిచారని అన్నారు. ఏజెన్సీ లోని ఆదివాసి గ్రామాల అభివృద్ధి రోడ్లు, విద్యుత్తు సాగునీరు, త్రాగునీరు తదితర సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించారని అన్నారు. కామ్రేడ్ శ్యామల వెంకట రెడ్డి గారి స్ఫూర్తితో వర్గ పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు, ఉస్తెల జ్యోతి, కొలగాని రమేష్, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, భూపేంద్ర, శాఖ కార్యదర్శులు వేణు, నాగలక్ష్మి, సీనియర్ నాయకులు బి జె ఎల్ పి దాసు పాల్గొన్నారు.

## మతతత్వ, ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే కామ్రేడ్ ఏచూరి కి మనమిచ్చే ఘన నివాళి

### -సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

దేశంలో మతతత్వ, ఫాసిస్టు శక్తులు బలపడుతున్నాయని వాటికి వ్యతిరేకంగా పోరాడటమే కామ్రేడ్ సీతారాం ఏచూరికి మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ 19వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో వార్డు కన్వీనర్ డి.కనక శ్రీ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు మూండ్రు ర్యూన్సీ పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో స్వామి మాట్లాడుతూ దేశంలో మత ఉన్మాద శక్తులు ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెడుతున్నారని, దేశసమైక్యతను, ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక అంశాలను ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం, సామ్యవాదం లను ధ్వంసం చేస్తోందని అన్నారు.



ఎలక్షన్ కమిషన్, సిబిఐ, ఐడి మొదలగు స్వయం ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. బీహార్ లో ఓట్లను తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు. కామ్రేడ్ ఏచూరి గారు దేశ సమైక్యత, సమగ్రత కోసం పాటుపడ్డారని అన్నారు. మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర లౌకిక శక్తులను ఐక్యం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అదే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.. ఈ వర్ధంతి సభలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి, శాఖ కార్యదర్శి కాక రమణ, జి.నాగలక్ష్మి, సింగ్ కోటేశ్వరరావు,బేగం, హైమావతి, చోటిమా, దేవి, వీరభద్రం, శ్రీనివాసరావు, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నర్రా రమేష్ మృతి పార్టీకి తీరని లోటు

### -భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు కామ్రేడ్ నర్రా రమేష్ మృతి పార్టీకి, కుటుంబానికి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్రా రమేష్ మృతికి నివాళులర్పిస్తూ సంతాప సభ నిర్వహించడం జరిగింది. డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు పి సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ నర్రా రమేష్ విద్యార్థి,యువజన,కార్మిక రంగాలలో ఎనలేని కృషి చేశారని అన్నారు. మార్క్సిస్టు పార్టీ నాయకుడిగా నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నిలిచారని అన్నారు. ప్రజా సమస్యలపై అనేక మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించారని అన్నారు.




కామ్రేడ్ నర్రా రమేష్ అనారోగ్యంతో అకాలంగా మృతి చెందడం పార్టీకి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ కమిటీ తరఫున సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు యు.జ్యోతి, ఎన్.నాగరాజు, కుల గాని రమేష్,కోరాడ శ్రీనివాస్, ఎస్. భూపేంద్ర,కుంజా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటి రామస్వరూప్ ఆచార్యులు... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ,





అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం తూర్పుగోదావరి జిల్లా కాకనాడకు చెందిన సోమేశ్వరరావు, కమల దంపతులు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి దామోదర్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## ఐటిడిఏలో విఘ్నేశ్వరుని మండపం వద్ద అన్నదానం

### -ముఖ్య అతిథిగా హాజరై అన్నదానం చేసిన ఐటిడిఏ పీవో రాహుల్


భద్రాచలం, ప్రభాతవార్త :



హిందువులు ఏ శుభకార్యం తలపెట్టిన మొట్టమొదటిగా పూజించేది విఘ్నేశ్వరునని తొలి పూజలు అందుకొనే వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఐటీడీఏ కార్యాలయంలోని ఉద్యోగులు నివాసం ఉంటున్న సముదాయంలో వరసిద్ధి వినాయక గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు వరసిద్ధి వినాయక గణపతి భక్తమండలి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భక్తులందరికీ భోజనాలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ భక్తి భావంతో కలిసిమెలిసి ఉండే విధంగా కుల మతాలకు తావు లేకుండా ఉండడం కోసమే ఈ పండుగలు జరుపుకుంటామని,తొమ్మిది రోజులపాటు విశేష పూజలు నిర్వహించి ప్రతిరోజు చిన్నపిల్లలతో మొదలుకొని పెద్దల వరకు ఉత్సాహంగా వివిధ సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఐటీడీఏ నివాస గృహ సముదాయం చాలా సందడితో కనువిందు చేయించిన మహిళలకు మరియు చిన్నారులకు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. ముఖ్యంగా ఐటీడీఏ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది అందరూ ఐకమత్యంతో ఉండడం వలన ఇటువంటి కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని,మహిళ ఉద్యోగులను మాత్రం తప్పనిసరిగా అభినందించాల్సి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో అశోక్ కుమార్, డిఇ ట్రైబల్ హరీష్, టి ఎ శ్రీనివాస్, ఆర్ఓఎఫ్ఆర్ డిటి లక్ష్మినారాయణ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకులు వెంకటస్వామి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల భాయ్ మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కేటీఆర్ పర్యటన వాయిదా

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఈ నెల 11వ తేదీన భద్రాద్రికొత్తగూడెంలో నిర్వహించనున్న మాజీ పురపాలక, ఐటీ శాఖ మంత్రి మరియు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు పర్యటన వాయిదా పడినట్లు ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తదుపరి కేటీఆర్ పర్యటన వివరాలు త్వరలోనే తెలియజేస్తామని, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు గమనించాలని పేర్కొన్నారు.

## మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలి

**-ప్రారంభమైన మిషన్ భగీరథ కార్మికుల సమ్మె**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మిషన్ భగీరథ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలని మరియు ఇతర సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ వర్ణశాల పంప్ హౌస్ ముందు శనివారం సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.పద్మ మాట్లాడుతూ .. భగీరథ పథకం లో గత 10సంవత్సరాలు పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని అధికారులు 3నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలని ఇవ్వాలని అడుగుతే తీసేస్తామని బెదిరింపులకు గురి చేయటం సరి కాదని అన్నారు. మూడు నెలలుగా జీతాలు రాక పోతే ఏం తిని పనిచేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలని ఇప్పటికే ఏఈ,డీఈ, పై అధికారులు అందరికీ తెలియజేసినప్పటికీ సమస్య పరిష్కరించలేదని జీతాలు వేయలేదని, ఈ సమ్మె చేయడానికి గల కారణం




ఈ ప్రభుత్వమేనని, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆదివారం పండుగ సెలవులు ఇవ్వాలని, యూనిఫామ్ లో ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని కనీస వేతన రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఖాదర్ బాబు మిసిని భగీరథ కార్మికులు సాయి చందు, సమ్మయ్య, దాసు, వెంకటేష్, కల్యాణ్, పవన్, క్రాంతి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మధ్యాహ్నం పర్ణశాల దేవాలయంలో దర్శనాలు నిలిపివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

నేడు పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ తలుపులు మధ్యాహ్నం 1 గంటలకు మూసివేయబడతాయని దేవాలయ ఇంచార్జ్ అనిల్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మరలా 8వ తేదీ తెల్లవారుజామున 5 గంటలకు తెరిచి ఆలయ సంప్రోక్షణ, శుద్ధి తదితర వైదిక కార్యక్రమాల అనంతరం ఉదయం 7.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలు పునఃప్రారంభం అవుతాయని తెలిపారు.

## పదోన్నతిపై వెళుతున్న లక్ష్మీపతిగౌడ్‌కు ఘనసన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 06 :

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పీకేఓసీ ప్రాజెక్టు అధికారిగా సుధీర్ఘకాలంపాటు పనిచేసి విశేషసేవలందించిన తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్ పదోన్నతిపై కార్పోరేట్ ఎస్టేట్స్ జీఎంగా వెళుతున్న సందర్భంగా ఏరియా అధికారులు, కార్మిక సంఘాల నేతలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వీడ్కోలుసభలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. సింగరేణికే తలమాణికంగా నిలిచిన మణుగూరు పీకేఓసీ ప్రాజెక్టులో సుధీర్ఘకాలం పనిచేయడంతో పాటు నిర్ధేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాల్లో ఆయన పోషించిన పాత్ర అభినందనీయమని కొనియాడారు. ఉత్పత్తి సాధనలో ఇతరులకు స్ఫూర్తిగా నిలిచి తోటి ఉద్యోగులతో మమేకమై పనిచేసిన ఆయన విధి నిర్వాహణను



గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, కేపీయూజీ పీవో వీరభద్రరావు, డీజీఎం(పర్సనల్) రమేష్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏఎస్‌వో ఏవీవీ వెంకట్‌రావు, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, డీజీఎం(సివిల్) శివప్రసాద్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీవైసీఎంవో జోతీర్మయిలతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్**

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో సెప్టెంబర్ 13 వ తారీకు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు , బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు , సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కారం ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఉద్యోగులు, కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమం

**- ఏరియా జీఎం శాలెంరాజు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా, సింగరేణి సేవ సమితి తరఫున ప్రత్యేక యోగ శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడుతోంది.కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ... యోగ శిక్షణ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు, శారీరకమానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందించడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు, ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి యొక్క రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు తెలియజేశారు."యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే



సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుంది" అని అన్నారు. "ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల శారీరక, మానసిక శ్రేయస్సు కోసం యోగ శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయి, ఈ కార్యక్రమం సెప్టెంబర్ 8వ తేదీ సోమవారం నుండి ప్రతి రోజు ఉదయం 6:30 గంటలకు రుద్రంపూర్ లోని ప్రగతి వనం నందు యోగ శిక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యోగా లాన్ వద్ద ప్రారంభమవుతుంది, అనుభవజ్ఞులైన యోగ శిక్షకురాలు, ఈ శిక్షణను అందిస్తారు. అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని జిఎం గారు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# బై... బై... గణేశా...

**- తొమ్మిది రోజులు పూజలందుకున్న గణపయ్యకు ఘనంగా వీడ్కోలు**

**- శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:

తొమ్మిది రోజులపాటు అట్టహాసంగా పూజలు అందుకున్న గణనాథుడికి జిల్లా ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. బై బై గణేషా అంటూ ఆటపాటలతో, డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలతో గంగమ్మ ఒడికి చేర్చారు. ముందు పూజలు అందుకునే ఏకదంతుడు.... విఘ్నాలన్నీ తొలగించే విగ్నేశ్వరుడు... పార్వతీ తనయుడు తొమ్మిది రోజులు పూజలు అందుకొని శనివారం గంగమ్మ తల్లి వడికి చేరాడు... నవరాత్రుల ఉత్సవాలు ఎలాంటి ఆటంకం కలగకుండా



నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విఘ్నాలన్ని తొలగించే విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుడికి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రకాశం స్టేడియం నుంచి జెండా ఊపి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శోభాయాత్రను ప్రారంభించారు. విశ్వహిందూ పరిషత్, వినాయక నిమజ్జన కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై నుండి గంగమ్మ వడికి తరలి వెళుతున్న గణనాధులకు పూలమాలలు వేసి ఆయన ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జన ఊరేగింపులు అట్టహాసంగా జరిగాయి. కొత్తగూడెం పట్టణంతో పాటు రామవరం, రుద్రంపూర్, గౌతంపూర్, చుంచుపల్లి, పాల్వంచ తదిత ప్రాంతాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు మేళతాళాలతో డప్పు చప్పుల నడుమ కోలాటం ఆడుతూ రంగులు చల్లుకుంటూ గణనాధునికి ఘనంగా వీడ్కోలు పలికారు. వినాయక వెల్లిరా... ఇక అంటూ స్వామివారిని భద్రాచలం గోదావరి నదిలో విజయవంతంగా నిమజ్జనం చేశారు. నిమజ్జన ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతిభద్రతలకు విద్వాతం కలగకుండా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు బందోబస్తు నిర్వహించారు నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాధులను కనులారా వీక్షించేందుకు పట్టణ ప్రజలు కొత్తగూడెం ఎంజీ రోడ్డు సూపర్ బజార్ సెంటర్ కు చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది జాతరను తలపించే విధంగా గణనాధుల ఊరేగింపు కోలాహలంగా మారింది చివరిసారి స్వామివారిని దర్శించుకుని ప్రజలు బై బై గణేశా అంటూ వీడ్కోలు పలికారు.



## జిపిఏగా బదిలీ అయిన జూనియర్ అసిస్టెంట్ సురేష్

**- సన్మానించిన తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది**



**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 06:**

తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కుందమల్ల సురేష్,రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో నూతనంగా తీసుకువచ్చిన చట్టంలో అధికారుల బాధ్యతల సంబందించిన జీవో లో భాగంగా ములుగు జిల్లాలో గ్రామ పాలన అధికారి(జీపీఓ)గా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా బదిలీ పై వెళుతున్న సురేష్ ను తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ,కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యాలయంలో ఇన్ని రోజులు తమతో విధులు నిర్వహించి అందరి మన్ననలను పొందిన స్నేహశీలి కుందమళ్ళ సురేష్ బవిష్యత్లో ఉన్నత పదవులు అలంకరించాలని సహచర సిబ్బంది ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సిబ్బంది రవి,సాయి,రాము మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో సవరణలు తెలియజేయండి

**- ఎంపీడీవో సునీల్ కుమార్**



**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 06:**

మండల పరిధిలో గల తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు,ఒక జడ్పిటిసి స్థానానికి సంబంధించి ఎన్నికల పోలింగ్ కేంద్రంలో ముసాయిదా జాబితా,ఓటర్ల ముసాయిదా జాబితాలను శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని నోటీసు బోర్డు లో ప్రచురించినట్లు ఎంపీడీవో సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు విషయంలో,ఓటర్ల ముసాయిదా జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 6 నుండి 8వ తేదీ వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో లిఖితపూర్వకంగా ప్రజలు తెలియపరచవలసిందిగా తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంపీటీసీ,జడ్పిటిసి రెండవ సాధారణ ఎన్నికలు 2025 నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేయబడిన పోలింగ్ కేంద్రంల జాబితా,ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ పై ఈ నెల 8వ తారీఖున ఉదయం 11:30 గంటలకు మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గుర్తింపు పొందిన మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులు (అధ్యక్ష/కార్యదర్శి) సకాలంలో సమావేశానికి తప్పక హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

## పోలీస్ కమిషనర్ నివాసంలో ఏర్పాటు చేసిన గణనాధుని నిమజ్జనం చేసిన పోలీస్ కమిషనర్ దంపతులు





**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త :**

గణేష్ నిమజ్జనం పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్, నిష్టాశర్మ కుటుంబ సమేతంగా ప్రకాష్ నగర్ మున్నేరు ఘాట్ వద్ద శనివారం గణనాధుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఆనంతరం నిమజ్జనం తిలకించారు.